# ముటుకూరు బాబా సెంటర్




గుంటూరుజిల్లా దుర్గి మండలం ముటుకూరు గ్రామంలో అవతారుని ప్రార్థనామందిర నిర్మాణం చురుగ్గా సాగుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థికమాంద్యంవల్ల, పెరిగిన ఖర్చులవల్ల ప్రేమికుల విరాళాలు సెంటర్‌నిర్మాణం కొనసాగటానికి అవసరమైంది. ఈ పరిస్థితుల్లో బాబాప్రేమికులు తమ వంతు సహాయం అందించవల్సిందిగా శ్రీ కొలిశెట్టి వెంకట నరసింహారావు, సెంటర్ అధ్యక్షులు ఒక ప్రకటనలో కోరారు. విరాళాలు పంపగోరువారు శ్రీ యాగంటి సుబ్బయ్య, ట్రెజరర్, అవతార్ మెహెర్‌బాబా ముటుకూరు సెంటర్, ముటుకూరు, దుర్గి మండలం, గుంటూరు జిల్లా- 522612. ఫోన్- 92900-16316 సంప్రదించగలరు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆన్‌లైన్ బ్యాంక్ అకౌంట్ నెంబర్. 11546058867 కూడా పంపవచ్చు.

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.
**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310 Postal Concession: R&D/ RNP/789/2009-11, Dt.07-01-2009

# మెహెర్‌బాబా

అవతార్ మెహెర్ బాబాకే అంకితమైన మాసపత్రిక

సంపుటి : 7 సంచిక:11 హైదరాబాద్ 2009 మార్చి పేజీలు: 40

Please visit : www.srimeherbaba.com వార్షిక సభ్యత్వం : రూ. 100/-



# ఆంధ్రా రెస్ట్‌హౌస్ మార్చి 15 ప్రారంభం

మెహెరాబాద్‌లో తెలుగువారికోసం ప్రత్యేకంగా నిర్మాణం చేపట్టిన ఆంధ్రారెస్ట్‌హౌస్ 2009 మార్చి 15 మధ్యాహ్నం 12 గంటలకు ట్రస్ట్ చైర్మన్ భావూజీ ప్రారంభించ నున్నారని బాబా ప్రేమికులు శ్రీ వై.ఎస్.సుబ్రహ్మణ్యేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ రెస్ట్‌హౌస్ మొదటి అంతస్థుకు జనవరి 9న స్లాబ్ వేశారు. ఫిబ్రవరి 15 కల్లా రెండవ అంతస్థుకు స్లాబ్ వేయడం పూర్తిచేయడమైందని శ్రీవై.ఎస్.రావు తెలిపారు.

కాగా, విశ్రాంతి భవనపు మిగిలిన పనులు అన్నీ పూర్తి చేయడానికి కనీసం రు. 15 లక్షలు అవసరమౌతుందని అంచనా. బాబా ప్రేమికులు సహృదయంతో, వారివారి పరిధిలో తగిన సహాయం తక్షణం అందించాలని శ్రీ వై.ఎస్.రావు విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం వై. సుబ్రహ్మణ్యేశ్వరరావు, అహ్మద్‌నగర్ పేరిట బ్యాంకు చెక్కు/డ్రాఫ్టు పంపవలెనని ఆయన కోరారు.

# మెహెరస్థాన్, కొవ్వూరులో సహవాస్

## ఏప్రిల్ 10న ఉదయం నుండి

మెహెరస్థాన్, కొవ్వూరులో ఏప్రిల్ 10 శుక్రవారం ఉదయం నుండి మధ్యాహ్నం 2 గంటలవరకు మెహెర్‌బాబావారి ప్రత్యేక సహవాస్ నిర్వహిస్తున్నట్లు మెహెరాబాద్ నుండి పలువురు బాబా ప్రేమికులు హాజరవుతున్నట్లు కార్యదర్శి శ్రీ వై.ఎస్.రావు ఒక ప్రకటనలో తెలిపారు.

# వివాహం

శ్రీ వై.ఎస్.రావుగారి మూడవ కుమారుడు చి॥ మెహెర్ శ్రీనివాస్ వివాహం 10.04.2009 రాత్రి 12.18 ని॥లకు నిశ్చయించినట్లు ఆయన తెలిపారు.

బాబా ప్రేమికులందరు ఏప్రిల్ 10న ఉదయం నుండి ఏర్పాటు చేసిన ప్రత్యేక బాబా సహవాస్‌లో పాల్గొని అనంతరం తమ కుమారుని వివాహంకు విచ్చేసి నూతన దంపతులను ఆశీర్వదించవల్సిందిగా ఆయన కోరారు.





# మెహెర్ సందేశం

**గురువు ఏది చెబితే దాన్ని, హృదయంతో పునరాలోచించక, తు.చ. తప్పక ఆయన మాటలను శిరసావహించాలి.**

*"Whatever the Master says, accept it with all your heart without thinking."*

**– మెహెర్‌బాబా**

గౌరవ సంపాదకులు
**మల్లాది కృష్ణానంద్**
**99595-53218,**
**krishnanandm@yahoo.com**

వ్యవస్థాపకులు:
**దశిక ప్రసాదరావు**
040-65699611
040-64542370

## లోపలి పేజీలలో...

1. సంపాదకీయం 5
2. జన్మదినోత్సవాలు 6-11
3. నోరి సీతమ్మ 12-14
4. మల్లాది గోపాలకృష్ణ మూర్తి 15
5. ప్రేమ 16-17
6. మందుబాబులూ! పారాహుషార్ 18
7. ఆర్మవాజ్ 19
8. లార్డ్ మెహెర్ 20-24
9. హైదరాబాద్‌లో జన్మదినోత్సవాలు 25
6. బాటసారులు 26-27
7. మా మాటలు 28-37
10. జీవిత సభ్యులు 38

**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం. 32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218

## మనవి

మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. మీకు 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.

Please visit : www.srimeherbaba.com

# విశ్వప్రేమ ఉత్సవం - హమీర్‌పూర్‌లో

అవతార్ మెహెర్‌బాబా హమీర్‌పూర్ నందు ఇచ్చిన ప్రథమ పావన దర్శన జ్ఞాపకాల విశ్వప్రేమ ఉత్సవం మెహెర్‌పురి - హమీర్‌పూర్‌లో 2009 నవంబర్ 17,18,19 తేదీలలో ఏర్పాటు చేసినట్లు కార్యక్రమ నిర్వాహకులు ఒక ఆహ్వానం తెలిపారు. కాగా, అవతార్ ధామ్- ఇంగోటా, (20 నవంబర్ 2009), మెహెర్‌వాన్‌ధామ్- మౌదహా (21 నవంబర్ 2009), మెహెర్ ఆస్థానా - (మహేవా) (22, 23 నవంబర్ 2009), మెహెర్‌ధామ్ - నౌరంగా (25,26 నవంబర్ 2009)లలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# ఆంధ్రా రెస్ట్‌హౌస్‌కు కావలెను

**1) వాచ్‌మెన్ 2) స్వీపర్ 3) వంటవాళ్ళు.** ఈ విధులకు వాలంటరీగా సేవలు అందజేసేందుకు బాబా ప్రేమికులు ఇష్టపడితే వారు తక్షణం తమ ధరఖాస్తులను శ్రీ వై.ఎస్.రావ్ 098481 11671 మెహెరాబాద్‌కు పంపుకోగలరు. ఎంపికయినవారికి భోజన, బస ఏర్పాట్లు రెస్ట్‌హౌస్ ప్రాంగణంలోనే ఉచితంగా అందజేయగలరు. తగిన నెలవారీ పారితోషికం అందజేయగలరు.

# MEHERABAD

## GENERAL INFORMATION

**For Hostel C&D Reservations, Contact**
Jal Dastoor, Hostel C&D Reservations, C/o Avatar Meher Baba Trust,Post Bag No.31, King's road, Ahmednagar- 414001, Maharashtra
**Meher piligrim Retreat:** Phone No.2548211
For MPR reservations, Contact:Piligrim Reservations, Avatar Meher baba Trust, King's Road, Post Bag 31, Ahmednagar -Maharastra 414001, Email: pimco@ambppct.org, Phone 0241-2548733

# హెల్ప్‌లైన్

మీరు ఎటువంటి ఫిర్యాదులనైనా అందించాలంటే **శ్రీ యన్. మహేశ్వర్‌రావు -040- 27964050, 9441218841,** శ్రీ కె.యస్. ఓం ప్రకాశ్- **94403-65640,** హైదరాబాద్‌లను సంప్రదించగలరు.





సంపాదకీయం

# బాబా సందేశాలు

అవతార్ మెహెర్‌బాబా 115వ జన్మదినోత్సవాలు బాబా ప్రేమికులందరూ ఎంతో వేడుకగా ఒక పండుగగా జరుపుకున్నారు. ఫిబ్రవరి 25న తెల్లవారు ఝామున మెహెర్‌బాబా జననకాల సమయంలో ఆయా బాబా సెంటర్‌లలో ప్రార్థనలు, ఆరతి గానం చేసారు. ఈ మేరకు రాష్ట్రం నలుమూలలనుండి ప్రతి బాబా సెంటర్‌లో వారు జరుపుకున్న అవతారుని జన్మదిన వేడుకలపై నివేదికల రూపంలో వార్తలు పంపారు. ఎన్నో సేవాకార్యక్రమాలు పలు బాబా సెంటర్లు నిర్వహించాయి. రోగులకు పండ్లు పంచిపెట్టారు. పేదలకు అన్నదానం, వస్త్రదానం చేసారు. మరికొన్నిచోట్ల రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఈ దఫా చిన్నపిల్లలు, యువత పలు కార్యక్రమాలలో పాల్గొనడం ఓ విశేషం చిన్నపిల్లలు నృత్యరూపకాలు ప్రదర్శించారు. యువత భజనలు, సంకీర్తనల్లో పాల్గొన్నారు. నాటికలు ప్రదర్శించారు. ఊరేగింపులు జరిపారు. నగర సంకీర్తనలు తెల్లవారుఝామున 5 గంటలనుండి నిర్వహించారు. ఇలా ఒకటేమిటి అనేక రీతుల నవంబరు 14 నుండి ఫిబ్రవరి 25 వరకూ 115 రోజులపాటు ఆయా సెంటర్‌లలో కార్యనిర్వాహకులు ప్రతిరోజూ సత్సంగ్ కార్యక్రమాలు నిర్వహించారు. అవతారుని నామ సందేశ వ్యాప్తికి ఎంతగానో కృషిచేసారు. వారందరికీ అవతారుని ఆశీస్సులు తప్పక లభిస్తాయి. కాగా, ఇదే ఒరవడిలో అవతారుని కార్యక్రమాలు ఆయన నామం, సందేశాల వ్యాప్తికి కృషి చేయాల్సిన అవసరం ఎంతో వుంది. మెహెరుని సందేశంలో పేర్కొన్నట్లు

- గురువు ఏది చేబితే దాన్ని, హృదయంతో పునరాలోచించక, తు.చ. తప్పక గురువుగారి మాటను శిరసావహించాలని అన్నారు.

*"Whatever the Master says, accept it*
*with all your heart without thinking."*

అవతారుని సందేశం మనకు అన్ని వేళలా శిరోధార్యం కావాలి

# అవతార్ మెహెర్‌బాబా

## 115వ జన్మదినోత్సవాలు

1968 ఫిబ్రవరి 25లో  బాబా ప్రేమికులు అవతారుని జన్మ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

1968వ సంవత్సరంలో తన ప్రేమికులందర్నీ 74వ బాబా జన్మదినోత్సవాలను పెద్ద ఎత్తున బహిరంగంగా జరుపుకునేందుకు బాబా అనుమతి ఇచ్చారు.

తెలుగునాట గల సుమారు 150 సెంటర్లు- అవతారుని జన్మదినం సందర్భంగా 74 రోజుల పాటు నిత్యం ఒక్కొక్క భక్తుని ఇంట్లో- ప్రత్యేక సత్సంగ్ కార్యక్రమాలు నిర్వహిస్తూ- బాబా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. మెహెర్‌బాబా ప్రేమలో- తెలుగు బాబా ప్రేమికులు- బాబా కోసం ఏం చేయడానికైనా అహర్నిశం సిద్దంగా వుంటారని బాబా మండలి వారు అభిప్రాయపడతారు.

కాగా, 1968 ఫిబ్రవరి 25న బాబా జన్మదినం రోజున మెహెరాబాద్‌లో మెహెర్‌బాబా నివాస ప్రాంగణమంతా రంగు రంగుల పూలమాలలతో - ఎంతో కదురమ్యంగా అలంకరించారు. ఆరోజున బాబా తన మండలి సభ్యులందరికీ ఆలింగనం ఇచ్చారు. బాబా తన డ్రైవర్ యూసఫ్, తోటపని చేసేపనివారలకు అందరికీ బాబా ప్రేమతో ఆలింగనం ఇచ్చారు.

ఆరోజున బాబా తన ప్రేమికులందరికీ ఒక టెలిగ్రాం ఇలా పంపారు.

నాకోసం జీవిస్తూ- నేను ఆదేశిస్తే నా కోసం మరణించడానికైనా సిద్దపడే నా ప్రేమికులందరికీ ప్రేమపూర్వక దీవెనలు తెలియజేస్తున్నానని బాబా ఒక టెలిగ్రాం పంపారు.

"On this, my apparent physical birthday, I send my homage and obeesance to my lovers who live for me and would, if ordered, die for me - Meher Baba"








1968 ఫిబ్రవరి 25న అహ్మద్‌నగర్‌లో స్థానిక బాబా సెంటర్ పెద్దలుకూడా పెద్దఎత్తున అవతారుని జన్మదినోత్సవాలం తలపెట్టారు.

నగరం నాల్గుదిక్కులా స్వాగత ద్వారాలు ఏర్పాటు చేశారు. నగరంలో పెద్దఎత్తున ఊరేగింపు నిర్వహణ చేపట్టారు. జబల్‌పూర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ గిరిజానందన్ దుబేని ప్రధాన వక్తగా ఆహ్వానించారు.

ఆ రోజున సాయంత్రం 4 గంటల సమయంలో బాబా- భావుతో - అహ్మద్‌నగర్ ప్రజలు నా పుట్టినరోజుని బహిరంగంగా పెద్దఎత్తున జరుపుకుంటున్నారన్నారు. పట్టణంలో పెద్ద ఊరేగింపు నిర్వహిస్తున్నారు. నన్ను సంతోషపెట్టాలని- వారు చాలా కష్టపడ్డారు. వాళ్ళు చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలన్నది నా కోరిక. ఐతే, వర్షం పడితేనో- అంటూ- వర్షం పడితే మాత్రం చేసిన ఏర్పాట్లు అన్నీ పాడైపోతాయి.  వర్షం పడుతుందంటావా? అని బాబా భావూని ప్రశ్నించారు.

ఆకాశం చాలా నిర్మలంగా ఉంది. వర్షం పడదులే- బాబా అని భావూ జవాబిచ్చారు. ఐతే, వర్షం పడితే ఏం జరుగుతుందో? స్థానిక బాబా ప్రేమికుడు సరోష్ మాత్రం చాలా బాధపడతాడు. అతను ఊరేగింపు కోసం కష్టపడి ఎన్నో ఏర్పాట్లు చేశాడు.

ఐనా- బయటకు వెళ్ళి ఆకాశం ఎలావుందో చూసి రమ్మనమని బాబా భావూని ఆదేశించారు. అలా బయటకు వెళ్ళి ఆకాశం వంక చూసి వచ్చిన భావూ ఆకాశం చాలా నిర్మలంగా వుంది. వర్షం గిర్షం పడేలా లేదు. నగర్‌లో కార్యక్రమం ప్రశాంతంగా

జరిగిపోతుంది. దానిగురించి ఏమీ ఆలోచించవద్దని బాబాతో పదేపదే భావూ చెప్పారు.

ఐనా, ఇది వర్షాకాలం కూడా కాదని భావూ అన్నారు. బాబా మాత్రం- ప్రతి పది- పదేహేను నిముషాలకు- బయటకి వెళ్ళి ఆకాశం కేసి చూసిరమ్మనమని భావూని పంపుతునేవున్నారు. వర్షం పడుతోందా? లేదా అంటూ అడుగుతునేవున్నారు. ఐతే, సరిగ్గా సాయంత్రం ఐదు గంటలకు ఆకాశం నల్లని మేఘాలతో అలుముకుంది.

ఇది గమనించిన భావూజీ బాబాకు చెబ్దామని వెళ్ళి చెప్పేలోగానే ధడాలున వర్షం పడటం ప్రారంభించింది. ఈ విషయాన్ని బాబాకు చెప్పగానే - చెప్పానుకదా! నేచెప్పినట్లే అయింది. నగర్‌లో కార్యక్రమం ఎలా జరుగుతోందోనని బాబా అన్నారు.

భావూ అయితే అచేతనుడయ్యాడు. ఇంతలో బాబా భావూని తన సంజ్ఞలతో మండలి సభ్యులు అలోబాని దగ్గర్లోని పెట్రోలు పంపుదగ్గరకెళ్ళి అహ్మద్‌నగర్‌లో వానపడుతోందో లేదో కనుక్కోమని, బాబా కార్యదర్శి ఆదీ. కె.ఇరానీకి నగర్ వుంటున్న ఫోను చేయమన్నారు. (ఆ రోజుల్లో ఇప్పటిలా ఫోన్లు ఎక్కువగా లేవు కదా!) బయటవాన పడుతుండటంతో భావూజీ తటపటాయిస్తూ గొడగుకోసం ప్రయత్నించబోతే బాబా ఆయన్ని కంగారు పెట్టారు. త్వరగా వెళ్ళమని సంజ్ఞలు చేశారు. దాంతో వానలో తడుసుకుంటూనే పురుష మండలితో వుంటున్న అలోబా దగ్గరకెళ్ళి బాబా ఆదేశాలును చెప్పి తిరిగి బాబా గది దగ్గరకి వచ్చాడు. నగర్‌లోని ఆదీతో ఫోన్లో మాట్లాడాక తిరిగి బాబా దగ్గరకు వచ్చి వాన కబురు చెప్పాలని చెప్పావా? అని భావూని తిరిగి బాబా ప్రశ్నించారు.

మీ అనుమతి లేకుండా ఎవరూ మీ గదిదగ్గరకు రాకూడదుకదా!! అందుకుని అలోబాతో నా మాటగా చెప్పు- ఇలాంటి మందమతిని నేనెక్కడా చూడలేదన్నట్లు భావూని బాబా విసుగ్గా అన్నారు.

దాంతో భావూ తిరిగి పురుషమండలివారి గది దగ్గరకి వెళ్ళేసరికి అలోబా అప్పటికే ఫోన్ చేయడం కోసం వెళ్ళిపోయాడు. దగ్గర్లోనే వున్న మెహెర్వాన్‌తో బాబా ఆదేశాలు చెప్పి- భావూ తిరిగి బాబా గదికి వెళ్ళారు. భావూ బాబా గది దగ్గరికి వచ్చేసరికి ఆ వానలో భావూ తడిసి ముద్దయి పోయాడు. భావూజీ కూడా చాలా చిరాకుగా కూడా వున్నాడు.

ఏమిటట ?

నగర్‌లోని ఆదీకి ఫోన్ చేయ్యాల్సినంత తొందరేమిటి?

నగర్‌లో వాన పడితే ఏమిటి పడకపోతే ఏమిటి?





వాన పడితే పడుతుంది?

అందులో పెద్ద వింత ఏముంది?

వాన పడితే బాబా ఏం చేస్తారు? ఇక్కడ- నేను వానలో పూర్తిగా తడిసి ముద్దయ్యాను. ఇలా తడిసినా వాన డ్రస్సుల్తో అర్ధరాత్రిదాకా ఇలాగే బాబా దగ్గర డ్యూటీలో వుండాలి. ఇలా అనుకుంటూ బాబా గదిలోకి భావూ వెళ్ళారు.

అవతారునికి తెలియనిది ఏముంటుంది?

భావూ మనస్సును అర్థం చేసుకున్న బాబా భావూని తన దగ్గరగా పిల్చి- అహ్మద్‌నగర్‌లో ఇలాగే వాన పడితే అక్కడ జరుపబోతున్న కార్యక్రమాలన్నింటికీ ఎన్నో అవాంతరాలు ఇబ్బందులూ వచ్చినట్లే అన్నారు. అక్కడ ప్రోగ్రాం ఏమోకానీ, ఇక్కడ నేనయితే పూర్తిగా తడిసి పోయాను. అన్నారు భావూ.

బాబా చిరునవ్వులతో, భావూజీని తన దగ్గరగా పిల్చి- బాబా తన చేతి రుమాలుతో సున్నితంగా - నింపాదిగా భావూ ముఖాన్ని తుడిచారు. నేను తుడుచుకుంటానులే- అని భావూ అన్నాకూడా- బాబా స్వయంగా ప్రేమతో భావూతలని ముఖాన్ని పొడితువ్వాలతో తుడిచారు.

తడిసిన బట్టలు విప్పి ఆరబెట్టుకోమని ఉతికిన పెద్ద తువ్వాలను భావూకిచ్చారు. బాబా చూపిన ప్రేమకు కలిగిపోయిన భావూ- తానే అనవసరంగా చికాకు పడ్డానని పశ్చాత్తాప పడ్డాడు.

ఇంతలో అలోబా నవ్వుకుంటూ బాబా దగ్గరికి వచ్చి- సంతోషకరమైన వార్త ఏమంటే- నగర్‌లో ఒక్క చుక్క వర్షంకూడా లేదని కబురు తెచ్చాడు. కనీసం ఆకాశంలో మబ్బులుకూడా లేవని చెప్పారని- అలోబా అన్నాడు. ఊరేగింపు చక్కగా ప్రారంభమైందని ఎలాంటి ఇబ్బందీలేదని అలోబా 'నగర్ సమాచారం' తీసుకొచ్చాడు.

బాబా సోదరుడు- ఆదీ జూనియర్ నగర్‌లోని కార్యక్రమాలకు హాజరయ్యాడు. అహ్మదనగర్ చరిత్రలోనే అంతటి గొప్ప ఊరేగింపు ఎప్పుడు జరిగి ఉండలేదని ఆనాటి కార్యక్రమాన్ని వివరించారు.

ఆరు గంటలపాటు సా॥ 5 నుండి 11 గంటలదాకా ఈ ఊరేగింపు జరిగిందని చెప్పాడు. అందంగా అలంకరించిన 25 జతల ఎద్దుల బండ్లు, రెండు బ్యాండు వాయిద్యాలు, మరెన్నో వాయిధ్య బృందాలు, పలు భజన బృందాలు, కవ్వాలీ బృందాలు పూలమాలా కృతమైన జీపులో నిలువెత్తు అవతారుని చిత్రపటంతో మెహెర్‌బాబా స్వయంగా జీపులో కూర్చున్నారా? అనే మాదిరి ఊరేగింపు - నగర సంకీర్తన

కొనసాగిందనీ ఆదీ జూనియర్ ఆనాటి విషయాలు వివరించాడు.

అన్ని మతాలు, కులాలు- వర్గాలువారు సుమారు 30 వేల మందికి పైగా ఆనాటి కార్యక్రమంలో పాల్గొన్నారని ఆది సీనియర్ బాబాకు చెప్పాడు.

అనంతరం ఫిబ్రవరి 27న ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాన కార్యకర్తలు పదిమందిని బాబా తన దగ్గరకు పిలిపించుకుని వారికి ప్రత్యేక ఆలింగన భాగ్యం కల్పించారు. ప్రస్తుతం మెహెరాబాద్‌లో వుంటున్న టి.కె.రామానుజం కూడా ఆనాడు బాబా దర్శనానికి అనుమతించారు.

అప్పుడు భావూకి అర్థమయింది. బాబా అంతగా ఎందుకు తనను తొందరపెట్టారో?

అవతారుడు చేసే ప్రతి పనికి ఒక ప్రత్యేకత ఉంటుందని తనకి అర్థమంయ్యిందని భావూ అన్నారు.

1969 ఫిబ్రవరి 25 బాబా జన్మదినోత్సవ వేడుకలనాటికి మెహెర్‌బాబా భౌతికంగా మన మధ్యన లేరు. అందుకనేమో 1968లో బాబా తన జన్మదినవేడుకలను బహిరంగంగా పెద్ద ఎత్తున జరుపమని ఆదేశించారు.

బాబా వారి ఆదేశాలు- సందేశాలు ఆయన భక్తులకు వెనువెంటనే అర్థంకావు. ఆయన ప్రతి సందేశం వెనుక ఒక బ్రహ్మాండమైన గూడార్థం వుంటుంది. ఈ విషయం బాబా ప్రేమికులందరికీ అనుభవపూర్వకమే.

తెలుగునాట అవతారుని జన్మదినవేడుకలు ప్రతి బాబా సెంటర్‌లో ఎంతో వేడుకగా జరుపుకుంటున్నారు. ఇటీవల 2009 ఫిబ్రవరి 25న మెహెర్‌బాబా 115వ జయంతి ఘనంగా జరుపుకున్నారు. ఫిబ్రవరి 25కి 115 రోజులకు ముందు - అంటే- నవంబరు 15 నాటి నుండీ జన్మదిన వేడుకలకు శ్రీకారం చుట్టి- ఈ 115 రోజులలో 115 మంది ప్రేమికుల ఇళ్లలో ప్రతి రోజూ కొన్ని గంటలపాటు సత్సంగ్ కార్యక్రమాలు నిర్వహించారు.

చివరాఖరుగా ఫిబ్రవరి 25న అవతారుని జన్మకాలం 5 గంటల కల్లా అందరూ సమావేశమై **'అవతార్ మెహెర్‌బాబాకు జై'** అని జయజయనాదాలు, ప్రార్థలను జరిపి ఆరతి యిచ్చి - ఇక ఆ రోజంతా ఒక్కో సెంటర్‌లో ఒక్కో రీతిన అన్నట్లు అనేక విశేష కార్యక్రమాలు నిర్వహించారు.

అవతారుని జన్మదినం ఆయన ప్రేమికులందరికీ ఒక దివ్య పావన పుణ్యదినం.

రాష్ట్రంలోని పలు బాబా సెంటర్లలో బాబా జన్మదిన వేడుకలపై అధిక సంఖ్యలో





వచ్చిన కార్యక్రమాల నివేదికలను తగినంతమేర వారు పంపినది పంపినట్లు ప్రచురించడమైంది. దయచేసి పరిశీలించగలరు. ఐతే స్థలాభావం వల్ల కొన్ని వినేదికలను సంక్షిప్తంగా రాయవల్సివచ్చింధి. దయచేసి అన్యథాభావించవద్దని మనవి.

ప్రతి బాబా ప్రేమికుడూ 'మెహెర్‌బాబా' అని కదా మన బాబా వారి సందేశం. అందుకే - అందరికీ - ప్రతి ఒక్కరికే - HAPPY BIRTH DAY. MANY HAPPY RETURNS OF THE DAY. JAI MEHER BABA...

# May Beloved Baba kiss your father

**Bhau Kalchuri <bhauji@mail.ambppct.org> 13 March 2009 19:51**
Beloved Avatar Meher Baba Ki Jai!
**To: Malladi Ramarao Date: Friday, 13 March 2009**

Subject: May Beloved Baba kiss your father

My dearest Ram Singh Kalchuri,

I received the information of your father's passing away and it is good that he passed away at the age of 82. I'm still 83 and I'm surviving, but my time is coming close. Your dear father Gopala Krishna Murthy joined Baba on March 10 the day of Id-E-Milad. Good that he joined Baba that day, and I know that day.

There are so many ceremonies after passing away and it goes on and on. But anyway, he joined Baba and he will come back soon and take part in His Universal Manifestation, when the world comes to Him.

I'm also very happy that your mother was running the Baba Women's Center at your home town Narasaraopeta.
May Beloved Baba kiss your father and send him back immediately to take part in His Universal Manifestation and make him a really very close Baba Lover.
BHAU

## పార్వతీపురంలో వివాహం

లాడె బాలక్రిష్ణారావుగారి చిన్న కుమారుడు చి॥ మెహెర్‌ప్రసాద్ వివాహం చి॥సౌ॥ జ్యోత్స్నతో 2009 మార్చి 5న పార్వతీపురంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి కాళ్యాణ మండపంలో జరుపుతున్నట్లు శ్రీ డి. వెంకట్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీమతి మాధవిలతగారి ఉపన్యాసం, శ్రీ సూర్యం బృందం భజన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు.

# నోరి సీతమ్మ

## (26.12.1928- 8.3.2009)



శ్రీమతి నోరి సీతమ్మ గొప్ప ధైర్యవంతురాలు, సాహిసి, నిష్కపటి, అన్నింటికీ మించి గొప్ప బాబా ప్రేమికురాలు. ఆమె అవతారుడిని తొలిసారిగా 1953లో తాడేపల్లి గూడెంలో, తిరిగి 1954 ఫిబ్రవరి 22న మచిలీపట్నంలోని వారి బంధువుల ఇంట్లో బాబాను దర్శించుకున్నారు. 1958 సహవాస్‌లో ఆమె స్వచ్ఛంద సేవకురాలిగా పాల్గొన్నారు. అవతారునితో ఆమె నేరుగా పలు దఫాలు ఉత్తరాలు రాసి తమ కష్టసుఖాలు చెప్పుకున్నారు. అవతారుడు ఏకాంతవాసంలో వున్నప్పుడుకూడా ఆమె బాబాకు లేఖలు రాసారని వారి కుమారుడు శ్రీ నోరి మెహెర్‌చంద్ తెలిపారు. మండలి సభ్యులు శ్రీ మెహెర్వాన్ సీతమ్మగారి మరణవార్త తెలుసుకొని తన సంతాపం తెలియజేస్తూ **శ్రీమతి సీతమ్మ అవతారుడు ఎంపిక చేసుకున్న అతి కొద్దిమంది మహిళా ప్రేమికురాళ్ళలో ఒకరని అన్నారు.** అలాగే మెహెరాజాద్ నుంచి కేటి ఇరానీ **ఎంతోకాలంగా అవిశ్రాంతంగా వున్న సీతమ్మకి విశ్రాంతిని బాబా ఇచ్చారని అన్నారు.**

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం

శ్రీమతి సీతమ్మ మహిళా పక్షపాతి. బాబావారి స్త్రీమండలికి ఆత్మీయురాలామె. మెహెర్‌బాబా మండలివారు 1970వ దశకంలో ఆమె కుమారుడు నోరి మెహెర్‌చంద్, హైకోర్టు అడ్వకేట్‌ను, బాబా మండలి సభ్యునిగా మెహెరాజాద్‌లో వుంచమని కోరారు. ఐతే, తమ కుటుంబ పరిస్థితులు అనుకూలించని దృష్ట్యా ఆమె అందుకు





అంగీకరించలేకపోయినా ఈ విషయం బాబా మండలితో ఆమెకుగల అనుబంధాన్ని తేటతెల్లం చేస్తుంది. బాబా స్త్రీమండలి ఆమెపట్ల ఎంతో ఆప్యాయంగా వుండేవారు. బాబా స్త్రీమండలితో సీతమ్మగారికి వున్నంత అనుబంధం తెలుగుబాబా ప్రేమికులలో మరొకరికెవరికీ లేదన్నది వాస్తవం. శ్రీమతి నోరి సీతమ్మ మార్చి 8, రాత్రి 8 గంటల ప్రాంతంలో తుదిశ్వాస విడిచారు. గత నెల రోజులుగా ఆమె అస్వస్థతతో వున్నారు.

### అరుదైన ధైర్యశాలి- నోరి హనుమంతరావు, కోఠి సెంటర్.

శ్రీమతి నోరి సీతమ్మగారు అవతారుని సేవలో ఎంతో ధైర్యంగా ఒంటరిగా ఎన్నో పనులు చేపట్టింది. జూబ్లిహిల్సు సెంటర్‌లో గెస్ట్‌హౌస్ నిర్మాణంలో ఆమెని దాదాపు 'ఒంటర్ని' చేశారు. ఒంటి చేత్తోనో, ఆ భవన నిర్మాణం ఆమె చేపట్టింది. ఆమె గెస్ట్‌హౌస్ నిర్మాణానికి శంఖుస్థాపన చేసింది. బాబా ప్రేమికులందర్నీ ఎంతో కొంత ధనసహాయం అర్థించింది. అప్పుగానైనా ఆర్థిక సహాయం కోరి - మూడు అంతస్థుల విశాల అతిథిగృహానికి శ్రీకారం చుట్టిందామె. అందుకు ఎంతో ధైర్యం కావాలి. ఆ ధైర్యం ఆమె సొంతం అని నా అభిప్రాయం. నేను ఆమెను 1960 నుండి ఎరుగుదును. మనస్సులోని మాటను నిష్కళ్మషంగా మాట్లాడే తత్వం ఆమెది. నచ్చినవాళ్ళను నచ్చినట్లు ఎంతగా అభిమానించేదో అంతే వేగంతో తనకు నచ్చని విషయాలను తూర్పారబట్టడంలో ఆమె ఏనాడూ వెనకాడలేదు. ఆమెది కపటం ఎరుగని మనస్తత్వం. ఎవరినైనా విమర్శించడంలో దాపరికం, అరమరికలు ఆమెకు ఉండేవి కాదని- నా అభిప్రాయం. తాను నమ్మిన విషయాన్ని కుండబ్రద్దలు కొట్టినట్లు ఆమె చెప్పేవారు.

ఈ విషయంలో ఆమె కొందరికి గిట్టకపోయినా ఆమె ఏమాత్రం లెక్కచేయలేదు. అవసరమొస్తే- **కాసుకో- చూసుకో** అనే ధోరణిలో ధైర్యంగా ముందుకెళ్ళిన సాహసి- గొప్ప బాబా ప్రేమికురాలు. మహిళల ప్రాధాన్యత కోసం, మహిళలు ఎందులోనూ వెనుకంజవేయరని భావించే నోరి సీతమ్మగారు అంతర్జాతీయ మహిళాదినోత్సవం నాడు బాబాలో లీనమవడం యాదృచ్ఛికమో? అవతారుని సంకల్పమో? అరుదైన ధైర్యశాలి- అరుదైన వ్యక్తి, సాహసి, మంచి నోరున్న - నోరి సీతమ్మగారు.

ఆమె ఆత్మకు అవతారుడు ప్రశాంతత చేకూర్చగలడు!!

### గొప్ప అన్నదాత- శ్రీ బి.రామక్రిష్ణయ్య, హైదరాబాద్

నోరి సీతమ్మగారు గొప్ప అన్నదాత. చాలాకాలం బాబా జన్మదినోత్సవాలలో పేదల అన్నదాన కార్యక్రమాలు ఆమె నిర్వహించింది. ఆ దరిమలా బాబా కార్యక్రమాలలో బాబా ప్రేమికులందరికీ భోజనాలు ఏర్పాటులో ఆమె ఎప్పుడూ ముందంజలో వుండేది. పలువురికి భోజనాలు పెట్టాలంటే ఆమె ఎంతో ఇష్టపడేవారు. బాబా మండలివారితో

ఆమె ఎంతో సన్నిహితంగా వున్నారు. మెహెరా-మణిల దగ్గర్నుంచి ఆమెను ఎంతగానో అభిమానించేవారు. మెహెరాజాద్‌లో తెలుగువారి పక్షాన నోరి సీతమ్మగారికి ప్రత్యేక స్థానం వుంది. జూబ్లి గెస్ట్‌హౌస్ నిర్మాణాన్ని ఆమె ఎంతో ధైర్యంగా చేపట్టారు. బాబా కార్యక్రమాలలో శిలాఫలకాలు- దాతలపేర్లుకు ప్రాధాన్యం ఇవ్వం కాబట్టి కానీ, జూబ్లీసెంటర్ గెస్ట్‌హౌస్ నిర్మాణం కొంతమేర జరిగి మధ్యలో ఆగివుంటే ఆర్.ఎస్.ప్రకాశ్‌రావు ఐ.ఎ.ఎస్. ఆయన అల్లుడు రామారావు- చార్టెట్ అక్కౌంటెంట్ సుమారు రు. 8 లక్షలు ఖర్చుచేసి- ఈ నిర్మాణాన్ని పూర్తిచేశారు. ఈ గెస్ట్‌హౌస్‌లో తమ పిల్లలు సక్రమంగా చూడని పెద్దలతో అనాధ ఆశ్రమం నిర్వహించాలన్నది ఆమె ఆశయం. ఈ విషయమై ఫిబ్రవరి నెలలో కూడా ఆమెని కలిసినప్పుడు **ఓల్డ్‌ఏజ్ హోం** నిర్వహణ ప్రయత్నం ఆపవద్దని ఆమె మమ్మల్ని కోరింది. హమీర్‌పూర్ ఇంగోటాలో అవతారుని పాలరాయి ప్రతిమకు- ఆమె ధనసహాయం అందించింది. అవతారుని కార్యక్రమాలకు, ముఖ్యంగా జంటనగరాలలోని అన్నింటికీ ఆమె సహాయం అందించి ముందుండని అంశమంటూ ఏమీలేదు. ఆమె భర్త నోరి రాజేశ్వరరావుగారు సీతమ్మగారి మాదిరి బాబా కార్యక్రమాలలో విరివిగా పాల్గొనేవారు కాదు. అలాగని ఆమెకేనాడు అభ్యంతం చెప్పలేదు. ఆయన సాంప్రదాయ పద్ధతులకే ప్రాధాన్యం ఇచ్చేవారు. మేం ఏదైనా సలహాకోసం సంప్రదిస్తే ఆయన తనవంతు సహకారం అందించిన సందర్భాలు అనేకం వున్నాయి. బాబాకు తన వ్యక్తిగత విషయాలు తెలుపుతూ ఆమె అనేక లేఖలు రాశారు. బాబావారి దగ్గర్నుంచి పలు సూచనలు సందేశాలు- నేరుగా ఆమె అందుకున్నారు. బాబా ప్రేమ నిండుగా ఆస్వాదించి తరించిన గొప్ప వక్తి- శ్రీమతి నోరిసీతమ్మ గారు. అవతారుని అండతో ఆమె ఆత్మకు శాంతికల్గాలని ఆశిస్తున్నాను.

**రాజేంద్రమెహెర్, కార్యదర్శి, జూబ్లిసెంటర్.**

జూబ్లిహిల్సు సెంటర్‌లో గెస్ట్‌హౌస్ నిర్మిద్దామని నోరి సీతమ్మగారు ఆనాడు ప్రతిపాదిస్తే మేమందరం తిరస్కరించాం. వ్యతిరేకించిన మాట వాస్తవం!! ఐతే- ఇలా ఎందుకయ్యా అంటే- ఆనాడు డబ్బుల్లేవు. అవిలేకుండా గెస్ట్‌హౌస్ అంటే మాటల్లో సాధ్యమా అని ఆమెని వారించాం. డబ్బుల మాట ప్రక్కన పెట్టి అతిథిగృహం ప్రధానం అని తాను నమ్మిన విషయానికి ప్రాధాన్యంతో శంఖుస్థాపన చేశేశారామె. నేడు ఆ మూడంస్తుల అందమైన అతిధిగృహం బాబా ప్రేమికులెందరికో నిత్యం ఆతిద్యమిస్తోంది. నేటికీ ఆమె **అతిథి దేవోభవ** అనే నమ్ముతారు. ఏవేళప్పుడు వారింటికి వెళ్ళినా కడుపారా తినిపించిగానీ ఆమె పంపేవారు కాదు. మెహెరాజాద్ మండలి వారికి అత్యంత ప్రీతిపాత్రురాలైన తొలితెలుగు బాబా ప్రేమికురాలు నోరి సీతమ్మ బాబా ప్రేమలో చాలా ధైర్యంగా అనేక కార్యక్రమాలు చేపట్టారు. **ఆమె ఈతరం మహిళలందరికీ ఆదర్శం.**





# మల్లాది గోపాలకృష్ణమూర్తి



ఐఎల్‌టిడి గోపాలకృష్ణమూర్తిగా అందరికీ చిరపరిచితమైన మల్లాది గోపాలకృష్ణమూర్తిగారు, మంగళవారం మార్చి 11వతేదీ సాయంత్రం, తన 82వ ఏట హైదరాబాద్‌లో బాబాలో లీనమయ్యారు. పశ్చిమ గోదావరి జిల్లాలో పుట్టి, కొవ్వూరు, రాజమండ్రిలో తదితర అనేక ప్రాంతాల్లో పనిచేసినా, నరసరావుపేటలో చాలాకాలం ఆయన స్థిరనివాసమున్నారు. అక్కడే వీరికి 'మెహెర్‌బాబా'తో 1965 ప్రాంతంలో పరిచయం కలిగింది. బాబా సెంటర్లు కొత్తగా వున్న 60వ దశకంలో, ధర్మపత్ని సుశీలాకృష్ణగారి చేత మహిళా బాబా సెంటరుని, ఎలిమెంటరీస్కూలు దాటని రెండవ కొడుకు కృష్ణానంద్ చేత మెహెర్‌బాలమండలిని నడిపించిన ధన్యులు. బాబా శరీర పరిత్యాగం చేసిన రోజున, వీరికి బాబా కలలో కనిపించారట. అంటే 1969 ఫిబ్రవరి 1వ తేదీన అన్నమాట. అప్పటికి బాబా మనమధ్య సశరీరంగా లేరన్న సంగతి వీరికి కానీ, వీరి మిత్రులకుకానీ తెలీదు. ఉద్యోగరీత్యా వూరు కదిలి వెళ్ళలేని పరిస్థితి కావటం వల్ల, భార్య, పిల్లల్ని మెహెరాబాద్‌కి పంపి, బాబా మహాదర్శనంలో పాల్గొనే సద్భాగ్యం కల్గించి, పరోక్షంగా తాను ఆ దర్శన భాగ్యం పొందిన తృప్తి చెందారు. అప్పటి నుంచి 1999 వరకు క్రమంతప్పకుండా అమరతిదికి హాజరయ్యారు.తన మరణానంతరం తన కోరిక గురించి చెప్తూ, ఎలాంటి కర్మకాండలు లేకుండా అంత్యక్రియలు చేయాలని అనంతరం బాబా చెప్పిన విధంగా ఎవరి ఇళ్ళకు వాళ్ళు వెళ్ళమని **తన వీలూనామాలో** ఆయన తన పిల్లల్ని ఆదేశించారు.

ఆయన కోరిక ప్రకారమే బాబా ప్రార్థలు, ఆరతి తర్వాత అవతార్ మెహెర్‌బాబాకీజై అంటూంటే ఆఖరి యాత్ర జరిగింది. అల్వాలులోని **స్వర్గధామంలో** ఆరతి పాడాక మల్లాది గోపాలకృష్ణమూర్తి గారి భౌతికకాయానికి అంత్యక్రియలు నిర్వహించారు.

# ప్రేమ

***-చింతన- వ్యాఖ్యాత- శ్రీ సి.వై.చింతామణి, విజయనగరం***

(ఆకాశవాణి, విశాఖపట్నం కేంద్రం నుండి 27.12.2008న ప్రసారమైనది)

జగత్తులో అతి చురుకైన శక్తి ఒక్క ప్రేమకే వుంది. మన నిత్యజీవితం వో చిన్నా, పెద్దా తేడా లేకుండా జరిగే అన్ని విషయాలు ప్రేమద్వారానే నెరవేరుతున్నాయి. సర్వత్రా వ్యాపించి యున్న ప్రేమలో అత్యున్నతప్రేమ దైవప్రేమ, అది యిస్తుందేగాని, అడుగదు. దైవ ప్రేమ వలననే సకల సృష్టి నిర్మాణమై, నిరంతరం పోషింప బడుతోంది. అగోచరమైన దివ్యప్రేమ, జడమైన ప్రకృతి వో స్పష్టంగా గాంచవలవుతుంది. వేలాది గ్రహములు గతి తప్పకుండా తిరుగుటలోను, ప్రాణాధారమైన వాయువు నిరంతరం సకల జీవరాశికి అధారభూతమై సాకుటలోను, మహాసముద్రములు ముందుకు వచ్చి మానవాళిని ముంచెత్తకుండ తనపరిధిలేనే మసలుటలోను, సూర్య చంద్రులు ఆరోగ్య ప్రదాతలై తమ అకారణ ప్రేమ ప్రసరించి, చరించటలోను ప్రేమ విస్ఫోటనం చూడగలుగుతున్నాం.

జీవితం ఎక్కడ వుంటే ప్రేమ అక్కడవుంటుంది. జీవితము, ప్రేమ పెనవేసుకుని వుంటాయి. మామూలుగా అర్థం చేసుకుంటున్నట్లు ప్రేమ అంటే స్వార్థపూరిత ఆలోచలనతోను, వుద్దేశములతోను వుంటుంది. పరిశుద్ధమైన ప్రేమలో కామం అవగింజంతైనా వుండదు. స్త్రీ వాంఛ, అధికార వాంఛ, ధనకాంక్ష, కీర్తికాంక్ష, స్వసుఖా న్వేషణ యవన్నీ ప్రేమను మలిన పరుస్తవి. చెడు సంస్కార ప్రాబల్యంతో చైతన్యంలో కృత్రిమంగా ప్రవేశించిన స్వార్థచింతనలతో ప్రేమ కల్తీ అవడంవలన చాలా వరకు స్వచ్ఛమైన ప్రేమ అరుదుగా కనిపిస్తుంది. నేను, నాది అనే భావన ద్వారా తనకు తానుగా లోతుగా పాతుకుపోయిన అజ్ఞానంతో నున్న చైతన్యాన్ని శుద్ధపరచుట చాలా కష్టం.

ఒక వ్యక్తి తన కుమారుడు చిరిగిన వస్త్రములతో కనిపించినపుడు చేయగలిగిన దంతాచేసి, వానికి మంచి దుస్తులు ధరింపజేసి వానిని సంతోషింపజేసి తాను సంతోషిస్తాడు. ఆ సమయంలో తన ప్రేమను స్వచ్ఛమైనదిగా భావిస్తాడు. కాని వీధిలో వేరొక బాలుడు చిరిగిన దుస్తులతో కనిపించినపుడు అతని హృదయం చలించదు. ఒకవేళ తనకొడుకు చినిగిన బట్టలతో కనిపించినపుడు కలిగిన భావం, వేరొకని చూచినపుడు కూడా కలిగితే అట్టిప్రేమ స్వచ్ఛమైనది, నిస్వార్థమైనది.





ప్రపంచ ప్రఖ్యాత తత్వవేత్త శ్రీ జిడ్డు క్రిష్ణమూర్తి ఒకరోజు వరండాలో కూర్చుని, చదువుకొనుచుండగా ఒక ముదుసలి యాచనకు వచ్చాడు. అతడు వంటిపై గుడ్డలు లేక చలికి బాగా వణుకుతున్నాడు. అదృశ్యం క్రిష్ణమూర్తిని చలింపజేసింది. తత్షణం లేచి, ఆ ముష్టివానిని సమీపించి, తన వస్త్రములాతనికి కట్టబెట్టి, తను దిగంబరంగా వచ్చి కూర్చుని తనపని చేసుకుంటున్నాడు. ఇది చూచిన అతని శిష్యులు నివ్వెరబోయి, అతనికి శుభ్రవస్త్రములు కట్టబెట్టారు. ఇక్కడ ఏం జరిగింది. నిస్వార్థ ప్రేమ పెల్లుబికి, దీనునిలో కూడా దైవత్వం కనబరచింది. అందువలననే అతను ప్రేమాస్పదుడు, పూజ్యుడు అయ్యాడు.

మారుతున్న మానవాళికో, తారుమారౌతున్న విలువల మధ్య మారని విలువప్రేమ. ప్రేమేదైవం. ఆప్రేమ ప్రేమించబడాలి, భగవంతుని ఎలా ప్రేమించాలి అనే శీర్షికలో అవతార్ మెహెర్‌బాబా యిలా వివరించారు.

సాటి మానవులను ప్రేమించుటయే భగవంతుని ప్రేమించుట. మన ఆత్మీయుల యెడ మనకెంతప్రేమ వుండునో, యితరుల పట్లకూడా అట్టి సద్భావనమున్నచో భగవంతుని ప్రేమించుచున్నట్లే.

పరులదోషము లెంచుటమాని, మనలోపము తెలుసుకుని సరిచేయుకున్నచో మనము భగవంతుని ప్రేమించుచున్నట్లే.

మన బాగుకొరకు యితరులను దోచుకొనుటమారు, ఇతరుల బాగుకొరకు మనలను దోచుకొనినచో...

మన దుర్దశగూర్చి వాపోవుటకు మారు, మనకన్నా దిగువస్థాయినున్నవారి కన్నను మనము అదృష్టవంతులుగా భావించినచో..

ఈశ్వర సర్వభూతానాం అని ఎరిగి, అతని సృష్టిలో ఏ జీవికిని హాని చేయకుండుటయే భక్తి, ఆరాధన అనే అనుభూతినొందినచో మనము భగవంతుని ప్రేమించినట్లే.

## కొత్తమాసువారి వివాహం

శ్రీ కొత్తమాసు సత్యనారాయణ, శ్రీమతి అనంతలక్ష్మీ పద్మావతి, చీరాలగారి పెద్దకుమారుడు చి॥వెంకట సుబ్రమణ్యేశ్వర స్వామిని వివాహం చి॥సౌ॥ వెంకట అనూషాతో ఆదివారం మార్చి 15 ఉ॥9.02 ని॥లకు మహాత్మాగాంధీ హౌసింగ్‌కాలనీ కళ్యాణమండపం, చీరాలలో జరుపుతున్నట్లు ఆహ్వానం పంపారు.

# మందుబాబులూ! పారాహుషార్

మెహెరాబాద్, అహ్మద్‌నగర్,
సెప్టెంబరు 8, 1937

**డియర్ ఘనీ,**

నీవు ముంబాయిలో ఫిల్మ్ స్టూడియోకు వెళ్ళావనీ, అక్కడ మధ్యం సేవించావనీ నాకు తెల్సింది, ఐతే, నీవు మందు ముట్టవని నాకు తెలుసు.

నిన్ను మెహెరాబాద్‌లోనే మూడు నెలలపాటు వుండమని ఆదేశించాను.

కానీ నీవు ముంబాయికి వెళ్ళావు. ఇది నా ఆదేశాలను ధిక్కరించడమే అవుతుంది.

మద్యం సేవించడాన్ని పూర్తిగా నిషేదించడమైంది. నీవు కనుక ముంబాయిలో మద్యం తీసుకున్నట్లయితే, నీవు మరో తీవ్రమైన తప్పు చేసినట్లవుతుంది.

నా మొదటి ఆదేశాన్ని ధిక్కరించి నీవు మెహెరాబాద్‌ను వదలి. ముంబాయి వెళ్ళడాన్ని క్షమించి వదిలేయగలను. మద్యంముట్టవద్దన్న నా కఠిన నిర్ణయాన్ని నీవు అతిక్రమించినట్లయితే- అందుకు నీవు క్షమార్హుడవు కావు.

నీవు ముంబాయిలో మందు తీసుకొని వుండవనుకుంటున్నాను. నీవు కనుక మద్యం తీసుకున్నట్లయితే నాతో నీ అనుబంధం నేటితో కటాఫ్ అయినట్లే!!

(యం.యస్.ఇరానీ)

మందుబాబులూ! పారాహుషార్

మద్యం సేవించడాన్ని బాబా అనుమతించ లేదు. అది బాబావారి ఆజ్ఞ. ఈ విషయమై మెహెర్‌బాబా 1937లోనే చాలా కఠినంగా ఉన్నారు. బాబా ప్రేమికకుటుంబీకులకు ఇదొక గొప్ప కనువిప్పు.

అలవాటంటూ వుంటే తక్షణం నిలిపివేయండి!!





# ఆర్నవాజ్



మెహెరాజాద్‌లో వుంటున్న మండలి సభ్యురాలు **"ఆర్నవాజ్" (90)** 2009 ఫిబ్రవరి 18, మధ్యాహ్నం 2.34 ని॥ సమయంలో అవతారుడిని చేరుకున్నారు. ఫిబ్రవరి 19 ఉదయం 11 గంటల సమయంలో మెహెరాబాద్‌లో ఆమెకు అంత్యక్రియలు నిర్వహించారు.

1920వ దశకంలోనే మెహెర్‌బాబాకు కార్యదర్శిగా పనిచేసిన దాదా చాంజీకి దగ్గరి బంధువు శ్రీమతి ఆర్నవాజ్. ఆర్నవాజ్ అంటే భగవంతుడిచ్చిన బహుమతి **..గిఫ్ట్ ఆఫ్ గాడ్‌గా** చెప్పుకోవచ్చు. అవతారుని సన్నిధిలో ఆర్నవాజ్ గడిపిన మధుర క్షణాలను గుర్తుచేసుకుంటూ గిఫ్ట్ ఆఫ్ గాడ్ పేరిట ఇంగ్లీషులో గ్రంధస్థం చేశారు. మౌనవాణి పబ్లికేషన్స్ తరఫున శ్రీ యం.వి.ఆర్.కె.బాలాజీ, హైదరాబాద్ ఈ గ్రంధాన్ని ప్రచురించారు.

బాబా ఆదేశాలమేరకు ఆమె **నారిమన్ దాదా చాంజీని** వివాహం చేసుకుని చాలాకాలం ముంబాయిలో వున్నారు. కాగా, మెహెరుని కోసం, ఆయన మండలి సభ్యులకోసం వారు ఎప్పుడు వచ్చినా బస చేసేందుకు వీలుగా ఆర్నవాజ్ – నారిమన్‌లు ముంబాయిలోని తమ అపార్ట్‌మెంట్‌లో కొంతభాగాన్ని ప్రత్యేకంగా కేటాయించారు.

బాబా నవజీవనంలోకి వెళ్ళేముందు- పింపలగాంలోని -మెహెరాజాద్- ఎస్టేట్స్ మొత్తాన్ని ఆర్నవాజ్- నారిమన్‌లకు అప్పగించిన విషయం బాబా ప్రేమికులందరికీ తెలుసు. 1974లో నారిమన్ మరణించాక ఆర్నవాజ్ మెహెరాబాద్‌లో శాశ్వతంగా బాబా మండలి సభ్యులతో వచ్చి చేరింది. నారిమన్- ఆర్నవాజ్ దంపతులకు బిడ్డలు లేరు. **"నేనూ- మెహెరా- మీ పిల్లలం"** అని ఆర్నవాజ్‌తో బాబా ఛలోక్తిగా అనేవారు. నిరంతరం, అనుక్షణం అవతారుని నామజపంతో పరితపించిన ఆర్నవాజ్ (90) చివరాఖరకు ఫిబ్రవరి 18న అవతారుడ్ని చేరుకుంది. ఆమె ధన్యురాలు.



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ

అక్టోబరు 4వ తేదీన రుస్తుం భార్య, ఫ్రీనీ బాబా దర్శనార్థం వచ్చింది. నిండుచూలాలు. కదలలేని పరిస్థితి. ఎందుకమ్మా ! ఇప్పుడు వచ్చావు అంటే, అబ్బే! నా కేమీ కష్టంగా లేదు. వారానికోసారి బాబావారిని దర్శించడం నాకు అలవాటు. అది ఇప్పటి అలవాటా! ఎప్పటిదో. ఈ వేళ ఎలా మానేస్తాను అందామె. బాబావారి దగ్గర కాస్సేపు గడిపి ఇంటికి తిరిగి వెళ్ళింది. నగర్ చెరుతూనే నొప్పులు వచ్చాయట. పండంటిబిడ్డ పుట్టింది. కూతురికి చిన్నారి మెహెరా అని పేరుపెట్టింది. పెద్దయ్యాక అందరికీ ముద్దుగా మెహెరూ అయింది.

ఖోదాదాద్ బాబావారికి తండ్రి తరపు చుట్టం. వరుసకి మామయ్య అవుతాడు. వయస్సులో పెద్దవాడే. అక్టోబరు 8వ తేదీన మెహెరాబాద్‌కి వచ్చాడు. ఎందుకని అంటారా? ఏముంది. నా మనవల్ని కూడా బాబా ఆశ్రమం స్కూల్లో చేర్పించాలని వుంది అన్నారు. ఈయనికి ఇద్దరు మనవలు. వాళ్ళూ ఆయనతోనే వచ్చారు. బాబావారి స్కూల్లో చేరారు. ఇలా, బాబా బంధువుల పిల్లలు ఎందరో మెహెరాశ్రమం స్కూల్లో చేరారు. బాబావారి మార్గదర్శనంలో ఆధ్యాత్మిక పాఠాలు నేర్చుకున్నారు.

ఒకరోజున కరాచీ నుంచి టెలిగ్రామ్ వచ్చింది. పీలామయి పచ్చి మంచినీళ్ళు తప్ప మారేం తీసుకోవటం లేదుట. **"కరాచీ వస్తానని బాబా నాకు మాట ఇచ్చారు. కానీ ఇంత వరకూ మావూరు రాలేదు" బాబా వచ్చేవరకు ఉపవాసం వుంటాను, అ**ని ఆమె భీష్మించుకొంది.

పీలామయికి బాబా వెంటనే సందేశం పంపారు. నిరాహారదీక్షనుమానమని ఆదేశించారు. ఐనా పీలామయి తనపట్టు వదలలేదు. బాబాకి బాగా కోపంవచ్చింది. వెంటనే టెలిగ్రామ్ పంపారు. 'నా ఆజ్ఞ ప్రకారం నడుచుకోకపోతే జాగ్రత్త", అని హెచ్చరించారు. "భోజనం చేయమన్నాను. భోజనం చేయాల్సిందే, అన్నారు. "నాకు ఎదురుప్రశ్న వేయకూడదు. నా కోరిక ప్రకారం నడుచుకోవాలి. నా కోరిక ఎంత చిన్నదయినా సరే. అలా చెస్తేనే నేను ప్రసన్ముడని అవుతాను.



మెహెర్‌బాబా మార్చి 2009

నేను ఫలానా రోజున ఏదో మాట ఇచ్చానని, ఆ మాట ప్రకారం నిలబడాలని నిలదీసే వ్యక్తి నాకు తమ్ముడు కాదు, చెల్లెలు కానేకాదు, అని స్పష్టం చేశారు.

పీలామయిని నా ఆధ్యాత్మిక సోదరి అని బాబావారు అనేవారేమో, టెలిగ్రామ్ చదివిన పీలామయికి కాళ్ళూచేతులు ఆడలేదు. బాబాని దిక్కరించే సాహసం చేయలేదు అంటూ, కాస్తంత ఎంగిలి పడింది. ఉపవాస దీక్ష విరమించింది. నన్నుక్షమించు బాబా 'అంటూ, బాబాకి లేఖవ్రాసింది. ఉత్తరం చదివిన బాబా చిరునవ్వునవ్వారు. సోదరికి ఆశీస్సులు చెప్పారు.

స్కూలు పరీక్షల తేదీలు ప్రకటించారు. అక్టోబరు 20వ తేదీన మొదటి పరీక్ష. కానీ స్కూలుకి 23 నుంచి నాలుగు రోజులు దీపావళి శలవులు ఇచ్చారు. ఇహ ఇంకేం పిల్లలకి ఆట విడుపు లభించింది. ఆటల్లో మునిగితేలారు. ఛాన్జీ, టీచర్లు పిల్లల చేత నాటకాలు వేయించారు. క్రికెట్టు ఆడించారు. వాళ్ళకి పాటల పోటీ పెట్టారు.

25వ తేదీన పిల్లల్ని బాబా పిక్నిక్‌కి తీసుకువెళ్ళారు. మండలివారుకూడా వచ్చారావాళ. ఆరంగావ్ నుంచి రెండుమైళ్ళ దూరంలో వుంది. పిక్నిక్‌కి వెళ్ళిన జాగా అక్కడే అల్పాహారం కానిచ్చి వాపసు వచ్చారు. ఆ వేళ ఛాన్జీతో బాబా కాసేపు చదరంగం ఆడారు. గుల్మాయి వచ్చింది. రాత్రి భోజనానికి మా ఇంటికి రమ్మని పిలిచింది. ఆమె మాటని బాబా కాదంటారా! అందరూ ఖుస్రూ క్వార్టరుకు వెళ్ళి విందు భోజనం చేశారావేళ.

26వ తేదీ దీపావళి పండుగ. మతాబాల వెలుతురుతో మెహెరాబాద్ నిండింది. టపాకాయల చప్పుడుతో హోరు ఎత్తింది. ఆవేళ ఉదయం బాబాకి తలంటి స్నానంచేయించారు. సాయంత్రం భక్తిగీతాలు పాడారు. నవంబరు రెండవతేదీన బాబా పిల్లల్ని రమ్మన్నారు. బాబా పిలుపుకు రానివారుండరు కదా! పిల్లలు అందరూ పరుగెత్తుకువచ్చారు. ఈవాళ్టినుంచీ మీరెవరితో మాట్లాడకూడదన్నారు. 'మీ టీచర్లతో మాట్లాడవచ్చు. అయితే, అదీ కేవలం క్లాసులోనే మాట్లాడాలి. ఇంకెక్కడా కాదు. హెచ్చరించారు. అలాగే బాబా, అన్నారు పిల్లలు. వాళ్లకి తెలిసిందల్లా బాబామాట

ప్రకారం చేయటమే ఎందుకు, ఏమిటి అని ఎదురు ప్రశ్న వేయటం తెలీదు వాళ్ళకి. సరే, ఇంతకూ ఈ కొత్త ఆర్డరు ఎందుకు వేసినట్లో? ఎవరూ అడగలేదు. బాబావారు చెప్పనూలేదు.

ఆవేళ్టినుంచి, అంటే నవంబరు 2వ తేదీ నుంచి బోర్కర్ దహీవాలా టీచరు అయ్యారు. అతన్ని అందలం ఎక్కించినంత పని చేశారుబాబా. పాఠాలు చెప్పేటప్పుడు కూర్చోడానికి స్పెషల్‌గా కుర్చీ వేయించారు. బయట పాఠం చెప్తుంటే, అతనిపై ఎండపడకుండా గొడుగు పెట్టారు. పాపం పాఠాలుచెప్పి అలిసి పోతున్నాడు అని అంటూ, బోర్కర్‌కి స్పెషల్ భోజనం ఏర్పాటు చేశారు. . బలానికీ ఆరోగ్యానికీ వో పండు ఇమ్మన్నారు. మరి ఇంత మురిపంగా బాబా చూసుకొంటూంటే, బోర్కర్‌కి కొండెక్కినంత ఆనందం కల్గింది. అతని గొంతులో కొంచెం దర్పం తొణికిసలాడింది.

ఇలా బోర్కర్‌కి అందలం వేయటం ఎందుకు అంటారా, ఇదంతా బాబా లీల గర్వభంగం కల్గించడానికి అడేవాటకం. పాపం ఈ సంగతి తెలీని బోర్కర్‌కి ఆహా! నా అంతటివారులేరు కదా అన్న భావన పట్టింది. అతిశయం, అహంకారం పెరిగాయి. గాలితీసిన బెలూన్‌లా కావడానికి ఎంతో సేపు పట్టలేదు. ఇది ఎలా జరిగిందంటే, బోర్కరు నెలరోజులు పాఠాలు చెప్పాక, ఇహ నువ్వు చాల్లే, నీబదులు అంగల్ ప్లీడరు పాఠాలు చెప్తాడు' అన్నారు బాబా, బోర్కర్‌కీ అంగల్‌కీ పోలికేలేదు. బోర్కర్ గర్విష్ఠి, ఆత్మాభిమాని. మరి అంగల్ నమ్రతకి నెమ్మెదితనానికి మారుపేరు. ఇతన్ని చూసి, బోర్కర్ ముడుచుకుపోయాడు. కాస్తంత అహంకారం తగ్గింది. అంతా వొక్కరోజులో కాదులెండి. కొద్ది రోజులకి. ఇది బాబాలీల కాకమరేమిటి. అంగల్‌నీ, బోర్కర్‌ని నడిపించింది ఆయనే . అయితే ఎవరి తగ్గ మార్గంలో వాళ్ళు ముందుకు తీసుకువెళ్ళారు. కొంతకాలానికి బోర్కర్ పూర్తిగా మారిపోయాడు. నమ్రత వినయం అతనిలో మూర్తీభవించాయి. మనస్సు విచ్చుకొంది.

నవంబరు 3వ తేదీన సైలర్ పుస్తకాలు పట్టుకొచ్చాడు. ఒకటా రెండా? , ఎన్నో పుస్తకాలు. చెక్కపెట్టిలో ప్యాకింగ్‌చేయించి తెచ్చాడు. ఇవన్నీ ఎవరికోసం? అన్నీ పిల్లలు చదువుకోడానికీ అన్నాడు. అయితే సరే, నా దగ్గరేవుంచు అన్నారు బాబా. అతడు అలానే చేశాడు. మెహెరాబాద్ కొండపైన బాబా సీటు ప్రక్కన పుస్తకాలు పెట్టించాడు.

ఈ పుస్తకాలని ఎవరూ ముట్టుకోకూడదన్నారు బాబా. అతను అలానే,చేశాడు. మెహెరాబాద్ కొండపైన బాబా సీటు ప్రక్కన, పుస్తకాలు పెట్టించాడు. ఈ పుస్తకాలని ఎవరూ ముట్టుకోకూడదన్నారు. బాబా ఆరాత్రి వాటిని స్వయంగా అలమారులో సర్దారు. బాబా వోకో పుస్తకం తీసి, కాసేపు చదివి, వాటిని అలమారాలో వరుసక్రమంలో





పెడుతుండటం చూసి ఎంతో ఆశ్చర్యం కలిగింది. ఏమిటి? బాబావారు ప్రతి పుస్తకాన్నీ తన ప్రేమలో ముంచి తీస్తున్నారా అనిపించింది. పిల్లలకి ఎంత ప్రేమకావాలో అంత మాత్రపు ప్రేమామృతాన్ని పుస్తకాలపై జల్లుతున్నాడా అనిపించింది. మర్నాడు, అంటే నవంబరు 4వ తేదిన, పిల్లలకు తలో పుస్తకాన్ని బాబా స్వయంగా ఇచ్చారు. ఆవిధంగా భగవత్ప్రేమవైపు ఆ చిన్నారుల మనస్సుని త్రిప్పారు.

ఆవేశ మధ్యాహ్నం మాటామంతీ సాహిత్యం వైపుకి వెళ్ళాయి. అందరూ తమకిష్టమైన రచయితల గురించి మాట్లాడుతూ " మీ అభిమానులెవరని బాబాని ప్రశ్నించారు. ముఖ్యంగా మీకు నచ్చే కవులపేరు చెప్పండి అని అడిగారు.

పరిష్యన్‌లో హాఫీజు అంటే ఇష్టం ఇంగ్లీషులో అయితే, షేక్స్పియర్, మిల్టన్, షెల్లీ ఇష్టమేనన్నారు. సంస్కృత కవి, నాటకరచయిత కాళిదాసును భారతదేశపు షేక్స్పియర్‌గా అభివర్ణించారు. షేక్స్పియర్ పేరుతో వున్న నాటకాలన్నీ ఆ మహానుభావుడు వ్రాసినవే. అతను వ్రాశాడో, మరెవరయినా వ్రాశారో అనచర్చకి అర్థంలేదు. షేక్స్పియర్ గొప్ప మేధావి. అయితే అతని నాటకాల్లో కవితల్లో ఆధ్యాత్మిక ఛాయలు మచ్చుకైనా కనబడవు అని బాబా పేర్కొన్నారు.

'షేక్స్పియర్ మళ్ళీ జన్మించాడు. గత జన్మలో అతను ఇంగ్లాండులో పుడితే, ఈసారి భారతదేశంలో వో బ్రాహ్మణ కుటుంబంలో పుట్టాడు అని, బాబా మరో కొత్తసంగతి చెప్పారు.

ఈనాటి షేక్స్పియర్‌లో గత జన్మనాటి భావోద్వేగం రాజకీయ చైతన్య స్రవంతిగా మారిందట. చిత్తశుద్ధి స్వలాభాపేక్ష లేకుండా రాజకీయాల్లో పాల్గొంటున్న వ్యక్తుల్లో ఇతగాడొకడు అని బాబా చెప్పారు. అయితే ఆ వ్యక్తి పేరు చెప్పలేదు.

మిల్టన్ మహాశయుడిగురించి మాట్లాడుతూ, ఇతను ఆధ్యాత్మికంగా బాగా ముందుకువెళ్ళాడు. సూక్ష్మ ప్రపంచంలో రెండవ భూమిక దాటలేకపోయాడు కానీ స్వర్గాన్ని, నరకాన్ని చూడగలిగాడు. అందుకనే **'పోయిన స్వర్గం', 'తిరిగి దొరికిన స్వర్గం'**, అంటూ రెండు పద్యకావ్యాలని రాయగలిగాడు. స్వర్గాన్నీ – నరకాన్నీ కళ్ళకి కట్టినట్లు వర్ణించాడు.

ఇహ షెల్లీ అంటారా, మంచివాడు. పెద్ద మనిషి. దేముడు అంటే భక్తి, ప్రేమ వున్నాయి. ప్రకృతిని ఆరాధించే వ్యక్తి . ఐతే, ఆధ్యాత్మికంగా ముందుకు పోలేదు. హాఫీజు, భగవత్‌సాక్షాత్కారం పొందిన అదృష్టవంతుడు. ఆధ్యాత్మిక రచనల్లో అందవేసినవాడు. ఫిరదౌసి, షేక్ సాదీల కంటే కూడా గొప్ప కవి హాఫీజ్ షమ్సే తబ్రీద్,

జలాలుద్దీన్ రూమీలు కూడా. బ్రహ్మైక్యం పొందిన మహనీయులు. ఒమర్ ఖయ్యాం గొప్ప కవి కానీ బ్రహ్మైక్యం పొందలేదు, అని బాబా చెప్పారు.

మర్నాడు ఉదయం, మండలి క్వార్టంల్లో కూర్చున్నప్పుడు చర్చ అక్బర్, శివాజీ, స్వామిరామదాస్, అశోక చక్రవర్తిల పైకి వెళ్ళింది. ఫ్రెంచి యోధుడు నెపోలియన్ కంటే శివాజీ గొప్ప వీరుడు అని బాబా పేర్కొన్నారు. నెపోలియన్‌లో ధైర్యం, శౌర్యం మూర్తి భవించాయి. తెలివైనవాడు కూడా. కానీ అహంకారి. క్రూరుడు. ఆశపోతు. శివాజీలో అహంకారం కానీ, ఆశపోతు తనం కానీ మచ్చుకైనా లేవు. అతనిలో నెపోలియన్‌కున్నంత నైపుణ్యం లేదు. ఐతేనేం, గొప్ప వీరుడు. ధైర్యశాలి. శివాజీకి స్వామిరామదాసు మార్గదర్శనం చేశారు. తన యావత్ జనాన్ని గురువుకి దానం చేస్తానన్నాడు శివాజీ. అతను అంత గొప్పవాడు. యుద్ధరంగంలో అన్ని పద్ధతులు అవలంబించవచ్చు. శత్రువుని వోడించాలంటే మోసం కూడా తప్పదు. వొకోసారి శివాజీ ఈ పద్ధతులన్నింటిని అవలంబించాడు. గొప్ప పరిపాలన దక్షుడాతడు. భారతదేశాన్ని పరిపాలించిన గొప్ప హిందూ రాజు ఎవరూ అని అడిగితే అశోకుడి తర్వాత శివాజీ పేరే చెప్పాలి. చక్కని నడవడిక శివాజీది. అతను ఏ పనిచేసిన సదుద్దేశ్యంతోనే చేశాడు.

ఇహ అక్బరు విషయానికి వస్తే, అతను మరో విలక్షణమైన వ్యక్తి. పుట్టింది తురక మతంలో. తన మతంపై వీరాభిమానం చూపలేదు. ఇతర మతాలని కించపరచలేదు. ఎవరేమతం పాటించినా అందర్ని చాలా గౌరవ భావంతో చూశాడు. ఇది అక్బరు గొప్పతనానికి, చక్కని నిదర్శనం, అని బాబా వారు తెలియజేశారు.

కార్తీక ఏకాదశి వో పుణ్యదినం. హిందువులు ఆవేళ ఉపవాసం వుంటారు. శివపూజ చేస్తారు. ఈసారి కార్తీక ఏకాదశి నవంబరు ఐదునవచ్చింది. మండలిలో వారు కొందరు తమ పూర్వీకుల మాదిరిగా ఉపవాసం వున్నారు. రోజల్లా మధ్యాహ్నం రెండు గంటలకి బాబాకి స్నానం చేయించారు. ధుని దగ్గర బాబా కూర్చొన్నారు, మహిళా మండలివారు గోరువెచ్చటి నీళ్ళని బుడ్డి చెంబుతో పోశారు. వాళ్ళు వెళ్ళాక పురుషమండలి వారు, రావ్ సాహెబ్ మాస్టారి క్లాసు పిల్లలు బాబావారిని స్నానం చేయించి ధన్యులయ్యారు. శివనారాయణ వింతగా ప్రవర్తించాడు. బాబా వొంటిమీద నీళ్ళు బాబా పోసుకొన్న ప్రతిసారీ, శివనారాయణ క్రింద పడిన నీళ్ళుతో తల ముంచాడు. ఇలా ఎందుకు చేస్తున్నావురా అని తోటి వాళ్ళు అడిగారు. అతగాడు ఏమన్నాడో తెలుసా, అతని మాటలు వింటే, ఇంత చిన్నకుర్రాడిలో ఇంత గొప్ప ఆలోచన ఎలా వచ్చిందో అన్న మీమాంసలో పడక మానరు. ***(సశేషం)***





# హైదరాబాద్‌లో జన్మదినోత్సవాలు

జంటనగరాలలో అవతారుని జన్మదిన వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయి.

ఫిబ్రవరి 24,25 తేదీలలో జూబ్లిసెంటర్‌లోను, ఫిబ్రవరి 25 సాయంత్రం 5 గంటల నుండి 9 గంటలదాకా కోఠి సెంటర్‌లోను, ఆ మర్నాడు మల్కాజ్‌గిరి సెంటర్‌లో శ్రీ జగన్నాధరావుగారి ఆధ్వర్యంలో, అనంతరం సికింద్రాబాద్ సెంటర్‌లలో బాబా జన్మదినోత్సవాలు ఘనంగా జరిగాయి. శ్రీ బి. రామక్రిష్ణయ్య, శ్రీ పి.గణపతిరావు, శ్రీ వెంకట్‌రావు, శ్రీ నోరి హనుమంతరావు, శ్రీ ఎన్.వి.వి.సత్యనారాయణ, శ్రీ ప్రసాదరాజు, శ్రీ పన్నగేశ్వరరావు తదితరులు అవతారుని సందేశాలపై ప్రసంగించారు. శ్రీ గోపి బృందం భజన గీతాలు ఆలాపించారు.

**ప్రస్తుత ఆర్థికమాంద్య పరిస్థితుల్లో తెలుగునాటగల సుమారు 200 బాబా సెంటర్ల కార్యనిర్వాహక సభ్యులు తమ సెంటర్ తరపున కనీసం నెలకు రూ.2000/- అహ్మద్‌నగర్‌లోని బాబా ట్రస్ట్‌వారికి విరాళంగా పంపాలని, జూబ్లిసెంటర్ కార్యదర్శి శ్రీ రాజేంద్రమెహెర్ ప్రకటించారు. అలాగే, జూబ్లిసెంటర్‌లో విశ్రాంతి జీవితం గడుపుతున్న పెద్దలు, వీలున్నమేరకు అందరూ నెలలో ఒక్కరోజున ఉదయం నుండి సాయంత్రం వరకు బాబా సెంటర్‌లో వుండి నిత్యం విచ్చేసే బాబా ప్రేమికులకు సహకరించాలని ఆయన కోరారు.**

కోఠి సెంటర్‌లో అవతారుడు ఉపయోగించిన వస్తువుల ఎగ్జిబిషన్ పలువుర్ని ఆకర్షించింది. బాలబాలికలు చిరంజీవులు- సంప్రీతి, మెహెర్‌నిధి, ప్రణవి, లావణ్య, మెహెర్ ఐశ్వర్య , మెహెర్ ధ్రుతి, మెహెర్ ఈషా, మెహెర్ ఆషిష్, దీపేష్, ఆనంద్, కృష్ణ, నందన్, రుషికా, రవళి, దివ్య, నిధి తదితరులు ఎంతో ఉత్సాహంతో, అమితానందంతో తమ నృత్యరూపకాలు ప్రదర్శించి బాబా ప్రేమికులను ఆనందపరిచారు. అవతారుని ఆశీస్సులందుకున్నారు.

మార్చి 1వ తేదీన, ఈ ఏడాదికి బాబా జన్మదినోత్సవ వేడుకలకు ముగింపుగా కోఠి బాబా సెంటర్‌లో యువతీ యువకులు 80 మందికి పైగా రక్తదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. జన్మదినోత్సవాలను 2008 నవంబరు 14 నుండి 2009 ఫిబ్రవరి 25 దాకా జంటనగరాలలో గల అనేకమంది బాబా ప్రేమికుల ఇళ్ళల్లో ప్రతినిత్యం బాబా సత్సంగ్ కార్యక్రమాలు ఏర్పాటుచేసి బాబావారి సందేశాల వ్యాప్తికి కృషిచేసారు. ఇందులో ముఖ్యంగా శ్రీ అప్పారావు (కూకట్‌పల్లి), శ్రీ రామచంద్ర, శ్రీ సదానందం, శ్రీ నోరి సూర్యనారాయణ దంపతులు, శ్రీ పి.ఎస్.కె.శర్మ, శ్రీ ఆంజనేయులు, తదితరుల కృషి వారందించిన సేవలు అభినందనీయం.

# బాటసారులు

కరీంబాబాకు ఉన్న ఈ చిత్రమైన అలవాటు విషయంలో జీసస్ చెప్పిన మాటలు స్ఫురణకు తెచ్చుకున్నచో మంచిది. "నీ కంటిలో ఉన్న దూలమును చూడక పోగా నీ సోదరునికంటిలో నలుసును మాత్రము చూడనేల?"

ఈ మస్తుల వికార ఆకారములు విచిత్ర ప్రవర్తనలు గురించి పాశ్చాత్యుడయిన నేను వ్రాయుచున్నపుడు ఎన్నో మూఢనమ్మకములను త్రోసిపుచ్చవలసివచ్చుచున్నది. అందువలన మస్తు ఒక విపరీతవ్యక్తి అని భావించే మానవుల యొక్క అయిష్టతకొంత వరకు తగ్గవచ్చును. కరీంబాబా యొక్క విలక్షణమైన అలవాటుగురించి చెప్పినది ఇంక చాలును.

తరువాత ఎక్కువ కష్టమేమీ లేకుండా కాకా, కరీంబాబా రాంచి చేరుకున్నారు. రాగానే అక్కడ ఈ "పులి మనిషి"ని మొదటిసారిగా చూచినవారంతా అతనిని పట్టుకుని తీసికొని రాగలిగినందుకు కాకాను అభినందించిరి. బాబా చరణముల వద్దకు అంతగొప్ప మస్తును లాగికొనివచ్చిన ఆ అదృశ్యవంతులయొక్క శక్తి అందరకు అర్థమయినది.

ఇప్పటికి ఆరవ భూమికకు చెందిన మస్తులు ఇద్దరను తనవద్ద కలిగివుండెను. మన ప్రేమాస్పదుడయిన చట్టిబాబా మొదటివాడు. ఇప్పుడు వచ్చిన దొడ్డవాడు కరీంబాబా రెండవవాడు. రాంచిలోను, తరువాత ఆరవభూమికలోవున్న మస్తు నివాసముందురు" అని చెప్పినమాటలు నిజమయినవి.

రాంచిలో కరీంబాబాకు ప్రత్యేకముగా ఒక చిన్నగదిలో బస ఏర్పాటు జరిగినది. బాబా అతనియొద్దకు నిత్యము అనేక పర్యాయములు వెళ్ళి ఆహారము తినిపించి చాలాసేపు ఏకాంతముగా కరీంబాబావద్ద కూర్చుండును. మామూలుగా కరీంబాబా మౌనముగానే ఉండెడివాడు. కాని అప్పుడప్పుడు మరుగుచున్న నీటి గిన్నిమీదనుంచి మూత ఆకస్మాత్తుగా ఎగిరిపడునట్లు ఫెడీమని ఒక చిన్నమాట చురుకుగా అనుచుండును. అది అసాధారణమైన పలుకయినను. బాబా తనవద్దవున్న సమయమునందు అతడు నవ్వుచూ పాడూచూ ఉండును. ఎవరయినా రాత్రి ఏ జామునందయినా లేచినచో కరీంబాబా కమ్మగా మృదువుగా తనలోతాను సంగీతం పాడుకొనుచుండుట వినగలడు. పైకి అంత గంభీరమయిన ఆకారము కలిగియున్నను ఇంత తియ్యనిపాట అతని





కంఠమునుండి వినబడుటవలన కరీంబాబా యొక్క అంతరంగ ప్రకాశము ఎవరికైనా ధ్యోతకమగును.

బాబావద్దకు గొనిరాబడిని ఇంక ఏ ఇతర మస్తులవలెనుగాక, కరీంబాబా ఎన్నడును స్నానము చేయించలేదు. కాని బాబా స్వయముగా అతనికి భోజనముపెట్టి ప్రతిరోజూ ఎన్నోమార్పులు వచ్చి అతనివద్ద కూర్చుండుచుండెను.

జూలై నెలాఖరున బాబా తనమండలితోసహా ఒకమారు కలకత్తా వెళ్ళి మెహెరాబాదుకు తిరిగివచ్చిరి. రాంచిలోని మస్తులతోకూడా కరీంబాబాను తీసుకువచ్చి మెహెరాబాద్ కొండమీద విడిదిచేయించిరి.

రాంచిలో ఉన్నపుడే బాబా మెహెరాబాద్ కొండమీద పాత ఆస్పత్రి భవనమునందు కరీంబాబాకు ప్రత్యేకంగా ఒక బోను కట్టించమని పెందుకు తంతియిచ్చిరి. గట్టి వెదురుకర్రలతో తడక తయారుచేసిపెట్టిరి. దానిసందులలోనించి అతనికి జలము ఆహారము ఇతర అవసరవస్తువులు సులభముగా యిచ్చుటకు వీలుగానుండినది. కరీంబాబాను మెహెరాబాద్‌కు తీసుకువచ్చినపుడు అతనిని ఈ బోనులో సౌకర్యముగానుంచిరి. బాబా ప్రక్కగదిలోనే ఉంటూ ప్రతరోజు అనేకపర్యాయములు వెళ్ళి కరీంబాబాకు ఏమేమికావలయునో స్వయముగా చూచెడివారు.

రెండువారముల అనంతరము కరీంబాబాతో తనపనిపూర్తి అయినదని కాకాను అతనిని తిరిగి కలకత్తాకు తీసికొనివెళ్ళమని చెప్పిరి. కరీంబాబాకు వెళ్ళడము ఇష్టం లేదు. కలకత్తాకు రైలు సమీపించుచుండగా కరీంబాబాకు బొత్తిగా ఏమియుతోచక చిరాకెత్తి రెండుపర్యాయములు కాకాను అద్భుతముగా లెంపకాయ కొట్టెను. కలకత్తాలో వెనుకటిచోటికే తీసుకువెళ్ళి అక్కడ దిగబెట్టి కరీంబాబాను చూచుచుండమని ఏర్పాటుచేసెను. దగ్గరలేనే ఒక డాక్టరు అస్పత్రి ఉన్నది. రెండుపూటలా కరీంబాబాకు కావలసిన ఆహారము పెట్టవలసినదిగా ఆ డాక్టరుకు చెప్పగా అతడు అంగీకరించెను. ఇందుకు కావలిసిన పైకముకూడా కాకా ఆ డాక్టరుకు యిచ్చెను. కరీంబాబా ఫోటో ఈ సమయంలోనే తీయబడినది. బాబాతో సాంగత్యము అయిన తరువాత తీయబడినది గనుకనే శుభ్రమైన కఫ్నీ (పొడుగుచొక్కా) ధరించినట్లు కనపడుచున్నది.

కలకత్తా నగరములోని మురికివీధులలోనుండిన ఒకానొక జీవరత్నముతో బాబాకు కలిగిన సాంగత్యముయొక్క యుదంతము ఇంతటితో ముగిసినది. 1940వ సంవత్సరం తరువాత బాబా రెండుపర్యాయములు కలకత్తాకు బీదలకు అన్నదానము నిమిత్తము ఆధ్యాత్మికాభివృద్ధి పొందినవారిని కలుసుకొనుటకు వెళ్ళినప్పటికీ, మరల కరీంబాబాను ఆయన కలియలేదు. *(సశేషం)*

## మా మాటలు  గుంటూరులో

25.2.2009 అవతార్ మెహెర్‌బాబా 115వ జన్మదినోత్సవము, అవతార్ మెహెర్‌బాబా గుంటూరు సెంటర్‌లో తెల్లవారుఝామున గం॥ 4.30 ని॥లకు ప్రారంభించబడి 5 గంటలకు "బాబా" దివ్య దర్శనము, ప్రార్థనలు, హారతి, కార్యక్రమములు జరుపుతున్నట్లు ఆహ్వానం పంపారు.

## అమలాపురంలో

అమలాపురంలో అవతారుని 115వ జన్మదినోత్స ఘనంగా జరుపుకున్నట్లు ఈ కార్యక్రమంలో శ్రీ యం. పనసన్న, మండపేట, శ్రీమతి వేణుకుమారి బాబా సందేశాలపై ప్రసంగించినట్లు వాచపల్లి అప్పలాచార్యులు, కె.జ్ఞానేశ్వర్, వైస్ ప్రసిడెంట్, గాదె లక్ష్మీకాంత గుప్త, ట్రెజరర్ & కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు.

## రాజమండ్రి

ఈ యుగావతారుడు ప్రియతమ మెహెర్‌బాబా 115వ జన్మదినోత్సవం 25.02.2009 బుధవారం అవతార్ మెహెర్‌బాబా రాజమండ్రి సెంటర్– రాజమండ్రిలో బాబా ప్రేమికులచే సంకీర్తనలు, మెహెర్‌బాబా సత్యప్రేమ సందేశములపై ఉపన్యాసములు ఏర్పాటుచేసినట్లు కె.నారాయణరావు, ప్రెసిడెంట్, పి.యస్.ఆర్.బోస్, వైస్– ప్రెసిడెంట్, కె.మహేష్‌కుమార్, సెక్రటరీ తెలిపారు.

## తెట్టెకుంట

అవతార్ మెహెర్‌బాబా 115వ జన్మదినోత్సవం 25 ఫిబ్రవరి 2009న ,**తెట్టెకుంట** అగ్రహారంలో ఉ॥ 4.30 గం॥లకు మెహెర్‌బాబా ధూన్, ఉ॥ 5 గంటలకు మెహెర్‌బాబా గారి జననకాల ఆరతి, కేక్ కటింగ్, ప్రార్థనలు, ఆరతి, సంకీర్తనలు, ప్రసాద వితరణ శ్రీ డి. ప్రభాకర్ రావు,చైర్మన్& మేనేజింగ్ ట్రస్టి, శ్రీ కంబోజి శ్రీనివాస్, సెక్రటరీ జరుపుతున్నట్లు తెలిపారు.

## ఏలూరు

అవతార్ మెహెర్‌బాబావారి జన్మదిన వేడుకలు 05.02.2009 గురువారం నుండి 25.02.2009 బుధవారము వరకు ఏలూరు పట్టణములోని మెహెర్ నిలయము నందు మరియు ఏలూరు పట్టణములోని పలు ప్రాంతములలో గల బాబా ప్రేమికుల గృహములందు సాయంకాలము గం॥ 6 నుండి రాత్రి గం॥ 8 వరకు సంకీర్తనలు, అవతారుని సత్యప్రేమ సందేశముల మననము జరిగింది.





## సిరిసిల్ల

సిరిసిల్లలో అవతార్ మెహెర్‌బాబా 115వ జన్మదినోత్సవం 25 ఫిబ్రవరి నాడు మెహెర్‌దున్ బాబా జననకాల హారతి బాబా జన్మదిన కేక్ కటింగ్, మెహెర్ శ్రీ పసుపులేటి మెహెరానంద్ గారిచే, బాబా ప్రార్థనలు మరియు సంకీర్తనలు సందేశములు ఏర్పాటు చేసినట్లు ఆహ్వానం పంపారు. ఈ కార్యక్రమంలో శ్రీ మద్ది నరసయ్య, శ్రీ గద్దం బాలస్వామి, శ్రీ యస్.రాజమల్లయ్య తదితరులు పాల్గొంటున్నట్లు తెలిపారు.

## గోదావరిఖని

అవతార్ మెహెర్‌బాబా గోదావరిఖని సెంటర్ బాబావారి 115వ జన్మదిన వేడుకల సందర్భంగా 25.02.2009 బుధవారం ఉదయం 5 గంటలకు హారతి, శ్రీయుత సోమారపు సత్యానారాయణ (మున్సిపల్ మాజీ చైర్మన్, రామగుండం) గారిచే ఉదయం 8.35 ని॥లకు సప్తవర్ణ పతాకావిష్కరణ, బి. శెంబుదాసు (హైదరాబాద్, రామంతాపూర్) గారిచే ఉదయం 9.05 ని॥లకు ధుని వెలిగించుట, అనంతరం బ్రహ్మాండమైన ఊరేగింపు యం. జనార్ధన్ రావు (మంచిర్యాల) గారిచే బర్త్‌డే కేక్ కటింగ్ డా॥ లక్ష్మీవాణి, స్త్రీ వైద్యనిపుణురాలు గారిచే ఉయ్యాల యం.రాజారావు (ఎన్.టి.పి.సి. సాయిబాబా ప్రేమికుడు) గారిచే వికలాంగులకు వస్త్రముల పంపిణీ సా॥ 7.05 ని॥ల నుండి 8.35 వరకు మెహెర్‌బాబా భజన కార్యక్రమం. యం. జనార్థన్‌రావు (మంచిర్యాల) గారిచే మెహెర్‌బాబా సందేశం, ఉపన్యాస కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆహ్వానం పంపారు.

## కాకినాడ కేంద్రం

అవతార్ మెహెర్‌బాబా కాకినాడ కేంద్రం (రామారావుపేట) అవతార్ మెహెర్‌బాబా 115వ జన్మదిన వేడుకలు ఫిబ్రవరి 24, 25 తేదీలలో పలు కార్యక్రమములు నిర్వహిస్తున్నట్లు ఎస్.వి. మెహెర్ ప్రసాదరాజు సెక్రటరీ ఆహ్వానం పంపారు.

## కరీంనగర్‌లో

అవతార్ మెహెర్‌బాబా కరీంనగర్ సెంటర్‌లో మెహెర్‌బాబాగారి 115 జన్మదిన వేడుకలు ఫిబ్రవరి 24న "బాబాగారి చిత్రపటానికి పూలమాల అలంకరణ" సాయంత్రం 6.30 ని॥ల నుండి 9 గంటలవరకు బాబా నామ సంకీర్తనలు ప్రసంగములు జరిగినవి. ముఖ్య అతిథులుగా శ్రీ పి. ఉపేందర్‌రావు, శ్రీ ఆర్ యాదగిరి రెడ్డి, శ్రీ వై. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. 25.02.2009 ఉదయం 4.30 నుండి 5 గం॥ వరకు "సచ్చితానంద పరమానంద మెహెర్ బాబా విజ్ఞానంద" నామ సంకీర్తనలు, అవతార్

మెహెర్‌బాబాకీ జై జై కార్, బాబా ప్రార్థన మరియు హారతి. బాబా బర్త్‌డే కేక్‌కట్ చేయుటం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ జి. గుండేరావు, అధ్యక్షులు, శ్రీ వై. వామన్‌రావు, శ్రీ కాసుగంటి లక్ష్మన్‌కుమార్ పాల్గొన్నట్లు శ్రీ ఎన్.కిషన్ రావు ఆహ్వానం పంపారు.

## జోగిపేట

మెదక్ జిల్లా జోగిపేటలో అవతారుని 115వ జన్మదినోత్సవ వేడుకలు- అదేరోజున జోగిపేట సెంటర్ 40వ వార్షికోత్సవం ఘనంగా జరుపుకున్నట్లు స్థానిక బాబా ప్రేమికులు కె. వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## వివాహం

చి॥ల॥సౌ॥ శ్రీవాణి (దేవి) వివాహము చి॥ శివప్రసాద్‌తో బిసంకటక్‌లో వారి స్వగృహమునందు తే॥ 03.03.2009, బుధవారం జరుపుతున్నట్లు శ్రీ అంధవరపు మోహనరావు, పార్వతి దంపతులు ఆహ్వానం పంపారు.

## వివాహం

చి॥ల॥సౌ॥ ప్రియంక వివాహం చి॥ అంబికేశ్‌తో పల్లవ్ భవన్, రింగురోడ్డు నెం.2, సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ దగ్గర, బిలాస్‌పూర్‌లో 20.02.2009, శుక్రవారం జరుపుతున్నట్లు శ్రీ వి. మెహెర్ ప్రసాద్, శశి మెహెర్ దంపతులు ఆహ్వానం పంపారు.

## వివాహం

చి॥ల॥సౌ॥ జయలక్ష్మి వివాహము చి॥ జగన్నాథరావు (జగన్)తో చీపురుపల్లి, కస్పావీధి, వైశ్యవర్తక సంఘ భవనమునందు తే॥ 12.03.2009, రాత్రి 2.14 ని॥లకు (తె॥ శుక్రవారం) జరుపుతున్నట్లు శ్రీ గొర్లె నర్సునాయుడుగారు ఆహ్వానం పంపారు.

## వర్నిలో పండుగే పండుగ

అవతారుని జన్మదినోత్సవాలు సందర్భంగా ఫిబ్రవరి 25న నిజామాబాద్ జిల్లా వర్నిలో పండుగ వాతావరణం నెలకొంది. వర్ని బహు చిన్ని ప్రశాంత గ్రామం. చుట్టూతా పచ్చని పొంటుపొలాలు. ఆ పొలాల నడుమ బాబావారి ప్రార్థనా మందిరం చుట్టుప్రక్కల గల రెండు మూడు గ్రామాలలో ఐదారు స్కూళ్ళకు ఫిబ్రవరి 25 న సెలవుదినం ప్రకటించారు. ఉదయం 8.30 నుండి 11.30 దాకా స్థానిక స్కూలు విద్యార్థులు, వారి వారి యూనిఫారాలలో, బాబావారి సప్తవర్ణ పతాకాలు చేతుల్లో ఊ పుతూ, బాబా





నామజపం బిగ్గరగా లయబద్ధంగా ఆలాపిస్తూ సుమారు 3 గంటలకు పైగా నగర సంకీర్తన 4 కి.మీ.పైగా చేశారు. స్థానికులు విద్యార్థులకు కావల్సినప్పుడల్లా మంచినీళు ్ళ, చాక్లెట్లు ఇచ్చి ప్రోత్సహించారు. ప్రతి సంవత్సరం నూరుమంది విద్యార్థులు పాల్గొనే ఈ నగర సంకీర్తలో ఐదు నూర్లకు పైగా బాలలు పాల్గొన్నట్లు, ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా హాజరయిన 'పండగమ్మ' రమణ తెలిపారు. బాలలునామం చెప్పేతీరు క్యూలో నిబద్ధతతో కూడిన వారి నడవిడిక చూసి, "నా కళ్ళు చెమ్మగిల్లాయని" రమణ బాబావారి ఆశీశ్శులు ఈ గ్రామీణులందరికీ లభిస్తాయని ఆయన అన్నారు.

## గోదావరిఖని

అమరతిథికి డెబ్బయిమంది ప్రేమికులు హాజరుఅయినారు. బాబా జన్మదినం 25.02.09 రోజున జరుపుకున్న బర్త్‌డే సదర్భంగా 1200 మందికి ప్రేమ విందు ఏర్పాటుచేశాం. 31.01.2009 రోజున గోదావరిఖని అవతార్ మెహెర్‌బాబా సెంటర్‌లో 50 మంది ప్రేమికులు పాల్గొన్నారు. మరియు మ. 12 గం॥ నుండి 12-15 వరకూ మౌనము పాటించి ప్రసాదం తీసుకుని వెళ్ళినారు. - **వి. రామ్మోహన్‌రావ్**

## శ్రీకాకుళం సెంటర్

25.02.09 బుధవారం బాబా జన్మదినోత్సవం సందర్భంలో ఉ॥4.30 నుండి బాబా జన్మ కాలిక ప్రార్థనలతో ప్రారంభించి 115 క్రొవ్వొత్తులు వెలిగించడమైనది. 7 స్టెప్‌లతో గల 10 కేజీల బరువు గల కేక్‌ను కట్‌చేసి హాపీబర్తుడే పాట పాడిరి.

బాబా ప్రత్యేకంగా అలంకరించిన వాహనముపై ఉదయం 7 గం॥ నుండి 8.30 వరకు పురవీధులలో ఊరేగించడమైనది. ఇందు సుమారు 200 మంది ప్రేమికులు పాల్గొనిరి. ఉ॥ 9 గంటలకు సోదరులు యన్.సత్యనారాయణగారిచే పతాకావిష్కరణ జరిగినది.

10 గంటల నుండి 1 గంట వరకు ప్రేమిక సహవాస్ జరిగినది. ఇందు ముఖ్య వక్తగా సి.జి.శర్మ, విశాఖ వారు బాబా జీవిత విశేషములను కదురమ్యముగా ప్రసంగించిరి. ముఖ్య అతిదిగా లక్ష్మీనారాయణ గారు శ్రీకాకుళం పాల్గొనిరి. ఇందులో సుమారు 600 మంది ప్రేమికులు పాల్గొనిరి.

### సేవాకార్యక్రమములు

ఉదయం 200 మంది రోగులకు జిల్లా వైద్యాలయములో పండ్లు పంచడమైనది. 50 మంది ఖైదీలకు జిల్లా జైలులో పండ్లు పంచడమైనది. లెప్రర్సీ కాలనీలో గల 30 మంది కుష్టురోగులకు దుప్పట్లు పంచడమైనది. మరియు 100 మంది పేదలకు అన్నదానం

జరిగినది. బెహరా మానసిక కేంద్రంలోగల 30 మంది మానసిక వికలాంగుల చిన్నారులకు పండ్లు, తువ్వాళ్ళు, దుప్పట్లు పంచడమైనది.

17.2.2009 నుండి ప్రతి దినం తెల్లవారుఝామున 4 గంటలకు 10 మంది ప్రేమికులు 5 వాహనములపై బయలుదేరి ప్రత్యేకించి బస్సు కాంప్లెక్సులు, దేవాలయ ప్రాంగణములు, రహదారి కూడలి వద్ద గల బస్సు షెల్టర్లుకు తిరుగుతూ అక్కడక్కడ నిరాధారంగా పడుకొని ఉన్న వ్యక్తులను కనుగొని వారికి ఒక దుప్పటి కప్పి బాబా ఫోటో ఇచ్చుట జరిగినది. ఈ కార్యక్రమము 3 రోజులపాటు జరిపి సుమారు 50 మందికి దుప్పట్లను పంచడమైంది.

25.02.2009 సాయంత్రం 6.30 నుండి 9 గంటల వరకు మెహెర్‌బాబా జీవిత చరిత్రపై యక్షగానం జరిగినది. ఇందు గానం... యు.వి.రమణమూర్తి, వచనం డి.వి.ఎ. కుమార్ హాస్యం .. జి.యస్.ప్రకాశ్ గానం చేసిరి. కథ, చక్కని సందేశములతో, శ్రావ్యమైన గానంతో కడుపుబ్బనవ్వించే హాస్యంతో వీనులకు విందుగొల్పే విద్యుత్ కాంతులతో కదురమ్యంగా ఈ కార్యక్రమం సాగినది. ఇందు సుమారు 500 మంది ప్రేమికులు పాల్గొనిరి.

## అనంతపురం

అవతార్ మెహెర్‌బాబా అనంతపురం సెంటరులో మెహెర్‌బాబావారి 115వ జయంతి మహోత్సవములు 2009 ఫిబ్రవరి 22 నుండి 25 వరకు పలువురు బాబా ప్రేమికుల గృహములలో బాబా ప్రార్థనలు, హారతి కార్యక్రమములు జరిగినవి. ఫిబ్రవరి 25న ఉ॥ 4.30 గంటల బాబా సెంటరులో నమో మెహెరుబాబా ప్రార్థనతో ప్రారంభించి. మెహెర్‌గానము బాబా నామ సంకీర్తన, బాబా మౌనము, బాబా జనన సమయమున హారతి, ప్రార్థనలు, నగర సంకీర్తన, బాబా సప్తవర్ణపతాకావిష్కరణ 1968వ సంవత్సరంలో మెహెర్‌బాబా 75వ జన్మదినోత్సములో మెహెర్‌బాబావారు వొసంగిన బాబా జన్మదిన సందేశము హెచ్.ఎం. శ్రీ సాయినాథ్‌గారు చదివి విపులీకరించిరి. కార్యక్రమాలకు హాజరైన బాబా ప్రేమికులకు ప్రసాదంగా బాబా పుట్టిన రోజుకేకు బాబా మెమొంటోలు, అల్వారారవిందు సెంటరు అధ్యక్షులు శ్రీ ఎస్.క్రిష్ణమూర్తి దంపతులచే ఏర్పాటు చేయబడినది. ***– సుంకు క్రిష్ణమూర్తి , అధ్యక్షులు, అనంతపురం సెంటర్***

## అనంతపురంజిల్లాలో

అవతార్ మెహెర్‌బాబా 115వ జయంతి మహోత్సవములు అనంతపురం, కదిరి, హిందూపురం, ధర్మవరం, గాండ్లపెంట, మల్లయ్యగారిపల్లి, కె.కుంట్లపల్లి, టి.కుంట్లపల్లి,





రాయచోటి సెంటర్లలో మరియు తదితర గ్రామాలలో బాబా జయంతి మహోత్సవములు ఎంతో వైభవముగా జరిగినట్లు తెలియజేయుటకు ఎంతో సంతోషించుచున్నాము. **– హనుమాన్ బాబా, కదిరి**

**– పెద్దిమహేశ్వరరావు, అధ్యక్షులు ఇలా తెలిపారు.....**

40వ అమరతిథి బాబావారి సమాధి సెంటరులో దర్శించుకునారు. 12 గం॥ నుండి 12.15 వరకు మౌనం పాటించినారు. ఫిబ్రవరి 1 నుంచి మార్చి 1 వరకు సంకీర్తలను వైభవంగా జన్మదినవేడుకలు జరుపుకున్నాం. 25న ఉ॥ 4.30 నుండి 5 వరకు నగం సంకీర్తన ఉ॥ 5 నుండి 1.15 వరకు జన్మకాల హారతి, ప్రార్థనలు– సంకీర్తన ఉ॥8 గంటలకు సప్తవర్ణ పతాకావిష్కరణ శ్రీ పోన్నాడ వెంకట రమణ, చైర్మన్ ఆర్.ఇ.సి.ఎస్. చీపురుపల్లిగారిచే జరిగినది. అనంతరం 10 గంటల నుండి ఒంటి గంట వరకు సంకీర్తన జరిగింది. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా శ్రీనివాసకుమార్, డి.ఇ.ఇ. శ్రీకాకుళం, శ్రీ కె.అప్పల నారాయణ, శ్రీకాకుళం విచ్చేసారు. సా॥ 5 గంటల నుండి 6.30 వరకు ఊరేగింపు ఉత్సవం సా॥ 7 గంటలకు ప్రార్థనలు హారతి ఇవ్వడమైంది.

## చింతపల్లి

శ్రీ అవతార్ మెహెర్‌బాబా చింతపల్లి సెంటర్ కార్యక్రమం 31.01.2009 40వ సం॥ అమరతిథిలగాయితు 25.02.09 115వ జన్మదినం సదరు సెంటర్‌లో అత్యంత వైభవంగా జరిగినది. కార్యక్రమంలో భజన కార్యక్రమం, ఇతర సాంఘిక నాటికలు, బాబా జీవిత విశేషాలతో కూడిన టెలిఫిలిమ్ కూడా ప్రదర్శించడం జరిగింది. ముఖ్యంగా 25.2.2009న బాబా వారి జన్మదిన కార్యక్రమము 25.02.09 తెల్లవారు 4 గంటల నుండి భజన కార్యక్రమము, బాబా ప్రార్థనలు, ఫిలింషో (జీవితచరిత్ర) జండా ఆవిష్కరణ శ్రీ యూనియన్ బ్యాంక్ మేనేజర్ వారి ద్వారా జరుపబడినది మరియు ప్రేమికులకు ప్రసాదములు వంచుట సుమారు 600 మంది ప్రేమికులు, స్థానిక అధికారులకు భోజన ఏర్పాట్లు చేయడమైనది. బాబావారి కార్యక్రమం అతి శ్రద్ధా భక్తులతో నిర్వహించడమైనది.

**– పి.కృష్ణమూర్తి**

## జి. సిగడాం

మా సెంటర్‌లో అవతారుడి 115వ జన్మదిన వేడుకలు 25.02.09న బాబా ప్రేమికులెంతో ఆనందముగా జరుపుకున్నాం. కార్యక్రమంలో భాగంగా బాబా జీవిత చరిత్ర, ప్రేమ సందేశాలు తెలియజేస్తూ కార్యదర్శి గోవిందరావు, జగదీశ్వరరావు,

రమణమూర్తిగార్లు చక్కగా ఉపన్యసించిరి. అనంతరము ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు పలకలు, పుస్తకములు అందజేసితిమి. గ్రామంలో సుమారు 400 మంది ప్రేమికులకి ప్రేమవిందు ఏర్పాటుచేసితిమి. -

***డి.ఆర్.కె. గోపాలరావు, అధ్యక్షులు***

## కన్‌కల్ సెంటర్

అవతార్ మెహెర్‌బాబా కన్‌కల్ సెంటర్ 28వ వార్షికోత్సవం ఆదివారం 08.03.09న అత్యంత భక్తిశ్రద్ధలతో అవతార్ మెహెర్‌బాబా సెంటర్, కన్‌కల్‌లో జరుపుతున్నట్లు ఆహ్వానం పంపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా శ్రీ కె.వెంకట్ రమణారెడ్డిగారు, ప్రధాన వక్తగా శ్రీ బి. రామకృష్ణయ్య గారు, హైదరాబాద్, హాజరవుతున్నారని తెలిపారు.

## నర్సీపట్నం

అవతార్ మెహెర్‌బాబా నర్సీపట్నం సెంటర్‌లో ప్రియతమ అవతార్ మెహెర్‌బాబావారి 115వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తెల్లవారు జామున 4.30 గంటలకు జన్మదినవేడుకలు ప్రారంభమయ్యాయి. ఉ॥ 5 గంటలకి బాబా వారికి హారతి, మౌనం, జన్మదిన శుభాకాంక్షలు చెప్పాము. ఉదయం 8 గం॥లకు సో॥ వడ్డి నాగేంద్ర ప్రసాద్ సప్తవరణ పతాకాన్ని ఎగురవేశారు. సెంటర్ అధ్యక్షురాలు శ్రీమతి జె.వరలక్ష్మి సప్తవర్ణ పతాకం యొక్క విశిష్టతను వివరించారు. సుమారు 70 మంది బాబా ప్రేమికులు ఈ జన్మదినకార్యక్రమానికి హాజరయ్యారు.

సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రత్యేక సంకీర్తనాకార్యక్రమము జరిగింది. **- వడ్డి నాగేంద్ర ప్రసాద్, నర్సీపట్నం**

## మంచిర్యాల

అవతార్ మెహెర్‌బాబా 115వ జన్మదిన వేడుకలు మంచిర్యాల సెంటర్‌లో నిర్వహించుటకు సెంటర్ కార్యవర్గం నిర్ణయించింధి. 25.02.09 బుధవారం రోజున అవతార్ మెహెర్‌బాబా పుట్టిన సమయం ఉ॥5 గంటలకు బాబా జనన సమయ ప్రార్థన దానికి మొదలు ఉ॥4.30 నుండి బాబా నామజపం, 5 గం॥ మెహెర్ బాబా నామం 14 సార్లు, 5.30కు నగర సంకీర్తన, 6.45 ధుని. సా॥ బండివరం రంగనాధస్వామి గారిచే ఉ॥ 7 గంటలకు పతాకావిష్కరణ. మ॥ 12.30 నుండి అన్నదానం హాస్టల్ పిల్లలతో భోజనాలు సుమారు 300 నుండి 400 మందికి అన్న సమర్పణ జరిగింది.

***- బి. బాలాజిసింగ్***





## హిందూపురం

మెహెరుడి 115వ జన్మదినోత్సవాలు ఘనంగా జరుపుకున్నాము. ఫిబ్రవరి 25న అవతారుని జన్మదినం రోజున తెల్లవారు ఝామున నుండి అర్ధరాత్రిదాకా అన్నట్లు పలు ప్రేమిక భజన, ఉపన్యాసం, సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడమైంది. ఫిబ్రవరి 25న హైదరాబాద్ నుండి శ్రీమతి దుర్గకుమారి శ్రీమతి ఎస్.ఎస్.లక్ష్మి విచ్చేసి అవతారుని సందేశాలపై విశేష ప్రసంగం చేశారు. జన్మదినోత్సవానికి చాలామందుగానే హిందూపురంలో ప్రతిరోజూ ఒక్కొరూ ప్రేమికుని ఇంట్లో నిర్వహిస్తూవచ్చిన బాబా సత్సంగ్ కార్యక్రమాలు ఫిబ్రవరి 26 తర్వాత నుండే కొనసాగిస్తున్నామని తెలియజేయడానకి చాలా సంతోషంగా వుంది. **- రాంకుమార్ & రమణకుమార్**

## తాడేపల్లిగూడెం

అవతార్ మెహెర్‌బాబా వారి 115వ జన్మదినోత్సవము 25.2.09 బుధవారం ఉ॥4.30 నుండి 115 జ్యోతులు వెలిగించుకార్యక్రమముతో ప్రారంభించబడినది. ఉ॥9 నల్లమల్లి వెంకటరెడ్డిగారిచే సప్తవర్ణపతాకావిష్కరణ, కొండపల్లి వెంకటాచార్యులగారిచే సప్తవర్ణ పతాక విశిష్టత తెలియజేయబడినవి. మధ్యాహ్నం పురప్రముఖులచే ఆధ్యాత్మిక విషయములపై ప్రసంగములు జరిగినవి. సా॥ 7.45కు కె.ఎల్.వి.నరసింహం గారిచే టాకింగ్ డాల్, కార్యక్రమము, కేంద్రబాలికలచే నృత్య ప్రదర్శనలతో జన్మదినోత్సవ కార్యక్రమము వైభవముగా జరిగిందని అధ్యక్షులు, శ్రీ గోరింట రామారాజు, సెక్రటరీ పి.బసవన్న ఒక ప్రకటనలో తెలిపారు.

## ఖమ్మం

అవతర్ మెహెర్‌బాబా 115వ జన్మదినోత్సములు 02.02.09 నుండి 23.02.09 వరకు ప్రతిరోజు ఒక ప్రేమికుల గృహములలో జరిగినవి. 25.02.09న జరిగిన జన్మదినోత్సవ కార్యక్రములో ఉదయము 4 గంటలకు నగర సంకీర్తన 5 గం॥లకు ప్రార్థనలు హారతి, భజనలు జరిగినవి. 9 గంటలకు వయోవృద్ధుల ఆశ్రమములకు వెళ్ళి స్వీట్లు, పండ్లు పంచిపెట్టబడినవి. మానసిక వికలాంగుల సంరక్షణకేంద్రములో పండ్లు, మిఠాయిలు పంచి పెట్టబడినవి. 10.30 నుండి 12 గంటల వరకు శ్రీ దీవిసుబ్బారావు హైద్రాబాదు వారచే భగవద్వచనము గురించి ఉపన్యసించిరి. మధ్యాహ్నము 12.30 నుండి సామూహిక భోజనకార్యక్రమము జరిగినది సుమారు 800 మంది కులమత ప్రసక్తి లేకుండా భోజనకార్యక్రమమునకు విచ్చేసి బాబా ప్రసాదమును స్వీకరించిరి. శ్రీ ఆర్.రామచంద్రయ్య ఛైర్మను ట్రస్టు సభ్యుల సహకారముతో కార్యక్రమమును నిర్వహించిరి. **- ఆర్. రామచంద్రయ్య, ఛైర్మన్**

# తాడేపల్లిగూడెం, రామారావుపేట

మా కేంద్రమునందు ప్రియతముని జన్మదినప్రత్యేక కార్యక్రమములు ఈ సంవత్సరం జనవరి 11 వ తేదీ నుండి ప్రారంభించి బాబా జన్మదినోత్సవమువరకు ప్రతిరోజూ ప్రేమికుల సంఖ్య పెరుగుతూ కార్యక్రమములు జరిగినవి.

జనవరి 18వ సెంటరు భవనమును విస్తరించిన సందర్భముగా జిల్లా సహవాస్ రాజమండ్రి కేంద్ర అధ్యక్షులు శ్రీ కె.నారాయణరావు ముఖ్యఅతిథిగా ఏలూరు కేంద్రమునుండి శ్రీ కె.హరనాథ్ బాబా గారి ఆధ్వర్యంలో నిర్వహించాము.

జనవరి 31న అమరతిథికి మధ్యాహ్నం మౌనం సమయమునకు సుమారు 300 మంది పట్టణవాసులు వచ్చిరి. బాబా ఆఖరి సమయములో పడిన వ్యధను వివరించగా ఆహ్వానితులు బాబా ఎడల మరువలేని ప్రేమను పొందారు.

ఫిబ్రవరి 25న బాబావారి 115వ జన్మదినోత్సవము చాలా వైభవంగా జరిగినది బాబా జన్మముహూర్తమునకు ముందుగా ప్రతిఒక్కరు 1 క్యాండిలు వెలిగించి బాబాకి తమ హృదయిములలో జన్మదినముకు ఆకాంక్షించుట సుమారు 400 మంది తరలివచ్చారు.

ఈ సంవత్సరం మా కేంద్రము నుండి ఉదయం ఊరేగింపు సుబ్బారావుపేటలో వున్న బాబా కేంద్రమునకు వెళ్లి అక్కడ ప్రియతమబాబాకి ప్రార్థనలు చేసి తిరిగి వచ్చాము. తదుపరి జరిగిన వివిధమత ప్రార్థనలకు బాబా సన్నిధిలో క్రైస్తవ, ముస్లిం, హిందు సోదరులు బైబిల్,ఖురాన్, భగవద్గీతలను చదివి, గత అవతారముల సందేశములు వినిపించారు.

సాయంత్రం సాంస్కృతిక ప్రదర్శనలు కదురమ్యముగా జరిగి వందలాదిమంది పట్టనవాసులు బాబాప్రేమలోని వినోదం పొందారు. బాబా జన్మదినోత్సవ కార్యక్రమునకు వైజాగ్ నుంచి శ్రీ తిరుపతి శర్మగారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

*- డా॥ వై. విజయసారథి, కేంద్ర అధ్యక్షులు*

# చోడవరం, విశాఖపట్నం జిల్లా

చోడవరంలో అవతారుని జన్మదినోత్సవాలు సందర్భంగా ఫిబ్రవరి 25న తెల్లవారు ఝామున 5 గంటలకు బాబావారి జన్మకాలమందు 115 కోవ్వత్తులు వెలిగించి సంకీర్తన కార్యక్రమం అనంతరం సత్సంగ్ ఏర్పాటు చేసినట్లు శ్రీ ఇ. నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.





# మెహెర్‌బాబా శతకము

*- సామలరాజమల్లయ్య (సిరిసిల్ల)*

సీ॥ ఇసుమంత నీ ప్రేమ ప్రసరింప మాకిల
భవరోగముండునా? భక్తలోల!
వినిన్‌త నీ భోధ వీడక నుండునా?
మత మౌఢ్యమదిమమ్ముమౌన రూప!
కనినంత నీరూపు కలుగక నుండునా?
మోక్షమ్ము మాకిప్డు మోహనాంగ!
జనులంత నీనామ జపమును జేయగా
మేల్కొనకుందురా? మెహెరు బాబ!
ఇట్టి వాడవు నీవని పట్టుకొంటి
నీదు కొంగును గట్టిగా నేడు బాబ!
మధుర మంజుల మెహన! మౌన భాష!
స్నిగ్ధదరహాస! మెహెరుబాబా! చిద్విలాస!

సీ॥ మరిపింతు విహమును మురిపింతువా ముష్కి
కానందడోలికలందు మమ్ము
కనిపింతు వెదయందు వినుపింతువోంకార
నినదంబు వీనుల కనవరతము
హసియింతు వెప్పుడు అందింతువద్వైత
బోధామృతంబును బోద్ధతి
కరుణింతు వార్తుల కలిగింతు వాత్మ జా-
గృతి వైభవమ్ము మాహితము గోరి
ఆత్మ సంతతి నెప్పుడు నాదుకొనగ
ఇట్టులెన్నియో రీతుల నీశ! జగతి
మధుర మంజుల మెహన! మౌన భాష!
స్నిగ్ధదరహాస! మెహెరుబాబా! చిద్విలాస!

- సశేషం

# మంచిర్యాలలో

శ్రీ బి. బాలాజీ సింగ్ గారి తండ్రి భైస కేశవ సింగ్ గారి సంవత్సరీకం 8-3-2009 మంచిర్యాలలో జరుపుతున్నట్లు తెలిపారు.

# జీవిత సభ్యత్వం

## 2009 జనవరి - ఫిబ్రవరి నెలలో పంపిన వారి వివరాలు

| నెం. | తేది | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1 | Feb.09 | Gopagani Teeshan, Miryalaguda | 1000=00 |
| 2 | Feb.09 | G. Padmavathi, Kadiri | 500=00 |
| 3 | Feb.09 | P. Raja Reddy, Kareemnagar | 500=00 |
| 4 | Feb.09 | M. Muralidhar, Palakollu | 500=00 |
| 5. | Feb.09 | D.V.S.S.R. Murthy, Amalapuram | 1000=00 |
| 6. | Feb.09 | T. Eswar Rao, Visakha | 500=00 |
| 7 | Feb.09 | P. Kameswara Rao, Visakha | 1000=00 |
| 8. | Feb.09 | Meher Bhairaiah, Kamareddy | 1000=00 |
| 9. | Feb.09 | Palthi Lakshmipathi, Kamareddy | 1000=00 |
| 10 | Feb.09 | Kamisettty Gangadhar, Kamareddy | 1000=00 |
| | | **మొత్తం** | **రు. 8,000.00** |

# జీవిత - వార్షిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- (వెయ్యి రూపాయలు)
2. రెండు దఫాలుగా కూడా రూ.500/- చొప్పున చెల్లించవచ్చు.
3. వార్షిక సభ్యత్వం రూ.100/-
4. మీ అడ్రస్సులో పోస్టల్ పిన్‌కోడ్ తప్పని సరిగా వ్రాయవలసింది.

బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు. మాకు అందిన జీవిత సభ్యుల వివరాలు ప్రతి నెలా పత్రికలో ప్రచురిస్తున్నామని గమనించగలరు.

**మా అడ్రస్: ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్,**
**యాప్రాల్, ప్లాట్ నెం.32, బాబాస్ హౌస్,**
**జె.జె. నగర్ కాలనీ, సికింద్రాబాద్-500 087,**
**ఫోన్: 99595-53218.**







Dance performance by Chi. G.Meher Ascharya on 31.01.2009 at Meherabad.



**'MEHERANJALI DANCE BALLOT"** Presented by **Avatar Meher Baba Centre, Rajam, Srikakulam District** on **30.01.2009** at **Meherabad**. Script and Music: J.Srinubabu, Chennai, Choreography: Dr. S. Ramesh.